

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 5 అక్టోబర్ 2025

పేజీలు 11


## రేపు పిఎంకె ఉడా చైర్మన్‌గా డా.సురేష్‌బాబు బాధ్యతల స్వీకరణ

# సేవకు పట్టం..

వైద్యరంగం నుంచి.. రాజకీయరంగం వరకు సేవే..





సాధారణంగా అయితే ఉన్నత కుటుంబాల నుంచి వచ్చే యువకులు హంగు ఆర్భాటాలకు మక్కువ చూపుతారు. కానీ తాను ఉన్నత కుటుంబంలో నుంచి వచ్చిన ఎలాంటి హం గులు ఆర్భాటాలు ఇతరత్రాలకు పోకుండా ప్రజాసేవనే ధ్యేయంగా ఎంచుకున్నారు. తన తాత ఒక భూస్వామి అయినా తండ్రి ప్రాచుర్యం కలిగిన ఎమ్మెల్యే అయినా తాను ఎక్కడ అలాంటి ఆర్భా టాలకి పోలేదు. సాధారణంగా జనంలో మెలుగుతూ అందరినీ అన్న.. తమ్ముడు.. అక్క.. అమ్మ.. అంటూ పలకరిస్తూ.. ఉన్నత స్థాయికి ఎదిగాడు. తాను వృత్తిరీత్యా వైద్యుడు అయినా తన రక్తం లోని రాజకీయ వాసనను వదిలిపెట్టలేదు. ఓవైపు వైద్యుడిగా సేవలను అందిస్తూనే దొరికిన సమయంలో ప్రజా పోరాటాలు చేస్తూ, ప్రజల పక్షాన నిలబడి ప్రజాసేవకే అంకితమైన వ్యక్తి కుప్పం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేష్ బాబు. రేపు ఆయన పిఎంకె ఉడ (పలమనేరు, మదనపల్లి,కుప్పం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఆయనపై ప్రత్యేక కథనం.

//కుప్పం, మేజర్‌న్యూస్//







- క్రమశిక్షణ, నిత్య కృషే ఆయనకు అలంకరణ.
- నిత్య విద్యార్థిగా ఎదిగిన నాయకుడు.
- సీఎం చొరవతో టిడిపిలోకి.
- డాక్టర్ సురేష్ బాబు బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఆయనపై ప్రత్యేక కథనం

వివరాలు 5లో..




## స్వర్ణ ఆంధ్ర-ఏ2047

# మిషన్‌లో నిర్లక్ష్యం..

- మహిళా కార్యదర్శులపై ఆరోపణలు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పలు మండలాల్లో పనితీరుపై సందేహాలు

5 లో

# ఆటోడ్రైవర్ సేవా పథకాన్ని ప్రారంభించిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి

### ఒక్కో డ్రైవర్ కు 15000 రూపాయల ఆర్థిక సహాయం



ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ప్రారంభించిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా వ్యాప్తంగా 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు రూ. 21,56,25,000/-ల లబ్ది.ఆటో డ్రైవర్ సేవా పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందని మంత్రి అనగాని అన్నారు, శనివారం స్థానిక కచ్చిపి ఆడిటోరియంలో ఈ కార్యక్రమంను ప్రారంభించిన మంత్రి ఈ పథకం ద్వారా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షలమంది డ్రైవర్లకు 435 కోట్ల రూపాయలు అందిస్తుందని మంత్రి అనగాని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో

మిగతా 2లో..



8లో..



- గోవింద నామ స్మరణతో మార్మోగిన బెటరాటస్వామి కొండ
- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, భక్తులు

## అంగరంగ వైభవంగా

# శ్రీనివాస కళ్యాణోత్సవం

# ఆటో డ్రైవర్ సేవా పథకాన్ని ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి మంత్రి




రూ. పదివేలు మాత్రమే ఇవ్వగా తమ ప్రభుత్వం 15000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందన్న మంత్రి అనగాని మరో సారి గుర్తు చేశారు,జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు ఈ పథకం కోసం ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 435 కోట్ల రూపాయలు ఇస్తుందని జగన్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో రూ. పదివేలు ఇస్తూనే ఫైన్ ల ద్వారా 20,000 రూపాయలు దోపిడీ చేసింది. పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్ పై ఏడాదికి 36 వేల రూపాయల భారం మోపింది. జగన్ ప్రభుత్వంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ల పై విపరీతంగా చలాన్లు రాసి వేధించారు ,రోడ్డు టాక్సు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి జలగలా పీల్చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. రోడ్ టాక్సు, గ్రీన్ టాక్స్ లు లేవు ,కార్మికుల కర్షకుల పక్షపాత ప్రభుత్వం నేడు రాష్ట్రంలో పరిపాలన సాగిస్తుందని తెలిపారు.

**16 నెలల్లో 16పథకాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం**

నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పెన్షన్ల పెంపు,డీఎస్సీప్రకటన, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ తదితర పథకాలపై తొలి సంతకం ,సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాల అమలు గురించి తెలిపాం. సలహాలు, సూచనలు స్వీకరించామని తెలిపారు

**అర్హులందరికీ ఆటోడ్రైవర్ సేవలో పథకం వర్తింపచేస్తాం**

2014 సంవత్సరంలో లైఫ్ టాక్స్ ఎత్తివేసి ఆటోడ్రైవర్ లకు మేలు చేసిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆగస్టు15 న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు పథకం ద్వారా ఏడు కోట్ల మంది మహిళలు ప్రయాణించారు.తద్వారా 300 కోట్ల రూపాయల లబ్ది కల్పించామని 2019 లో వచ్చిన జగన్ ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ ఆపివేయడమే కాకుండా పెట్టుబడి దారులను రాష్ట్రంనుండి తరిమికొట్టారు. అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆహ్వానించి అనేక పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని అద్భుతమైన రాజధానిగా అమరావతి నిర్మాణానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గమనించి ప్రజలందరికీ తెలియజెప్పాలి. అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, రాష్ట్రయాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహా యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటి ఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర హస్తకళలఅభివృద్ధి ఛైర్మన్ డా.పసుపు లేటి హరిప్రసాద్,రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఛైర్మన్ రుద్ర కోటి సదాశివం,రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, తిరుపతి మునిసిపాలిటీ డిప్యూటీ మేయర్ఆర్.సి. మునికృష్ణ, తిరుపతి నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, రీజనల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ బి.కృష్ణవేణి,ఆర్ టి ఓ మురళీమోహన్, వాహన యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

### రేణిగుంట పంచాయతీ తీరుతో

## వాహనదారుల అవస్థలు

**రేణిగుంట, మేజర్న్యూస్:**



రేణిగుంట మేజర్ పంచాయతీ వీధుల్లో వాహన దారుల అవస్థలు వర్ణనా రహితం. ప ట్ట ణ ం లో ని మిరియాల బాబ వీధిలో శనివారం సాయంత్రం కాలనీలోకి వెళ్లిన కారు ఈ ప్రాంతంలో కాలువపై ఉన్న బండను తొలగించిన పంచాయతీ సిబ్బంది తిరిగి బండను కాలువపై వేయకపోవడం వల్లనే ఈ ఘటన చోటుచేసుకుందని వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఈ ప్రాంతంలో బుధవారం రోజున వీధిలైట్లు వెలగలేదని పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**గుడిపాల, మేజర్ న్యూస్:**



గుడిపాల మండల కేంద్రంలో గత నెల 19.09.2025 వ తేదీ ఉదయం 6.00 గంటల సమయంలో పానాటూరు గ్రానైట్ ఫ్యాక్టరీ వద్ద వెల్లూరు వైపు నుండి చిత్తూరు వైపుగా ఒక వ్యక్తి నడుచుకుంటూ వస్తూ ఉండగా, అతనికి వెనుక వైపు నుంచి ఒక టెంపో వాహనంగుద్దగా, అతనికి తలకు బలమైన గాయం తగిలి స్పృహ లో లేకుండా పడిపోయాడు, వెంటనే అతనిని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లడం జరిగింది. అతను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 4.10.2025 మరణించడం జరిగింది. ఇతని ఆచూకీ ఇంతవరకు తెలియలేదు, ఇతని గురించి ఎవరికైనా వివరాలు తెలిసినట్లు అయితే గుడిపాల 9440796712 వారిని సంప్రదించగలరు. ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## డిటోనేటర్లు, జిలెటిన్ స్టిక్‌లు స్వాధీనం

### - కేసు నమోదు చేసిన సీఐ సుబ్బరాయుడు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బీంగానపల్లి సర్కిల్ వద్ద శనివారం సి ఐ సుబ్బరాయుడు తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా కుర ప్పపల్లి గ్రామానికి చెందిన మనీ, గంగాధర్ గుట్టలు పగలగొట్టడానికి ఆరు డిటోనేటర్లు, జిలెటిన్ స్టిక్‌లు తీసుకువెళ్తుండగా వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.50వేలు విరాళం

**సూళ్లూరుపేటరూరల్, మేజర్న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కేంద్రంలోని మన్నే ముత్తేరి గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన నారి దేవకమ్మ. పంచాయితీ రాజ్‌లో పనిచేస్తూ పదవి విరమణ అనంతరం తన గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి శనివారం 50 వేలు రూపాయలను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మన్నే ముత్తేరి గ్రామంలో పుట్టి పెరిగి ఉద్యోగం అనంతరం తిరిగి పుట్టిన సొంత గ్రామంలో ఇల్లు కట్టుకుని ఇక్కడే మా మధ్యలోకి రావడం మాకు సంతోషంగా ఉందని అన్నారు. మేము అడగక పోయినప్పటికి ఆమె స్వయంగా వచ్చి నా వంతు విరాళం 50 వేలు ' ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపాధ్యాయుడు రమణయ్య, ప్రభాకర్, నెల్లిపూడి చెంగయ్య పాల్గొన్నారు.

## నగరంలో చైన్స్ స్నాచర్స్ హల్చల్

### ఐదుగురు మహిళ మెడలో గొలుసులు చోరీ

### శనివారం 3 నుంచి 5 గంటల మధ్య చేతివాటం ప్రదర్శించిన చైన్ స్నాచర్లు

**తిరుపతి, మేజర్న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు చోట్ల, ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరోచోట చోరీ జరిగిన వైనం. ఈస్ట్ పోలీస్ స్టేషన్లోనే పోస్టల్ కాలనీలో ఓ మహిళ మెడలో చైన్ తెంపుకెళ్ళిన ఘటన. అలిపిరి పోలీస్ స్టేషన్ లోని ఉపాధ్యాయ నగర్, గొల్లవాని గుంట, రాయల్ ఓక్ షో రూమ్ సందులో, గంగారాం ఫంక్షన్ హాల్ ఎదురుగానున్న సందులో వరుస చోరీలు చేసిన చైన్ స్నాచర్లు. ఓ పక్కన పోలీసులు బంగారం రేటు పెరిగిందని జాగ్రత్తలు చెబుతున్నా.... రోడ్డుపై నిర్లక్ష్యంగావెళ్తున్న మహిళలలోని గొలుసులు అపహరణ. చైన్ స్నాచర్ల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.



# బోనుపల్లి గ్రామంలో ఆగని వైసీపీ నేతల దౌర్జన్యాలు, అరాచకాలు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామంలో కె వెంకటాద్రి తండ్రి మస్తానయ్య వ్యక్తి బీరమిట్ట దగ్గర పొలం పారుదల కోసం 3 ఫేస్ మోటార్ సర్వీస్ కొరకు రుసుం కట్టుకున్నాడు, విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి సర్వే నిర్వహించి స్కెచ్ వేసి 11 కె.వి పోల్స్ మాత్రమే నాటారు, మిగతా మెటీరియల్ కోసం అధికారులు వేచి ఉండండి పంపిస్తాము అన్నారు. ఇప్పుడు నాలుగు సంవత్సరాలుగా వెయిట్ చేస్తు ఉండగా మూడు నెలల క్రితం మెటీరియల్ వచ్చింది. సెప్టెంబర్ 27 వతేది విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు 11 కేవీ వైర్లును లాగుతుండగా కట్టుబోయిన చెంగయ్య తండ్రి చిన్నేయ్య వారి కుమారులు కె.గిరి, కె.రామయ్య, కె.లక్ష్మయ్య అభ్యంతరం వ్యక్తపరిచారు. ఇప్పుడు ఎందుకు అభ్యంతరం వ్యక్తపరస్తున్నారు అని అడగగా, అను వెంటనే వారు వెంకటాద్రి మరియు అతని కుమారుడుపై దుర్భాషలాడేరు, కట్టుబోయిన చెంగయ్య వారు కుమారులు చేసిన అబ్జెక్షన్ ను వెంకటాద్రి అధికారి ఎఈకి ఫిర్యాదు చేసినాడు. నేను వచ్చి దగ్గర ఉండి 11 కేవీ వైర్లును లాగించి వస్తాను అని ఎఈ వెంకటాద్రికి హామీ ఇచ్చారు. 01.10. 2025న ఎఈ పంపించిన మెటిరియల్ కోసం కాపలా ఉండగా వైస్సార్సీపీ కట్టుబోయిన చెంగయ్య కుమారులు వచ్చి సదరు మెటిరియల్


**బోనపల్లి రైతులు**

పగలకొట్టి, అక్కడ పాతిన పోల్స్ ను అన్నింటిని విరగకోట్టుతుం డంగా వెంకటాద్రి, వారి కుమారుడు వారికి అడ్డువచ్చి ఎఈ వచ్చే వరకు ఆగండి ఆ తర్వాత మీ ఇష్టానుసారం చేసుకుందురు అని చెప్పుతుండగా అను వెంటనే సదరు నాయకులు దుర్భాషలాడి వెంకటాద్రి కొడుకుని తల మీద బలంగా కొట్టి గాయపరిచారు, వెంటనే వెంకటాద్రి కొడుకుని శ్రీకాళహస్తి ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చికిత్స చేయించారు. పోలిస్ అధికారులు వచ్చి కేసు నమోదు చేసినారు. బొనుపల్లి గ్రామం వైయస్సార్ పార్టీ నాయకులు అభంసుభం తెలియని రైతులు మధ్య విబేధాలు, కుల విభేదాలు సృష్టించి వారి జీవితాలతో ఆడుకోవడమే కాకుండా వారి రాజకీయ క్రీడలో రైతులను పావులుగా వాడుకుంటున్నారు. ఈ గ్రామంలో ఉన్న టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ డి.రామానాయుడుకి ఈ సమస్యలో ఎటువంటి సంబంధంలేదు, కాని వైస్సార్సీపీ పార్టీ నాయుకులు గాలి రవీంద్ర నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు ఉద్దేశ్య పూర్వకంగా మాజీ సర్పంచ్ ని ఈ సమస్యలోకి లాగుతున్నారు. వైస్సార్సీపీ పార్టీ నాయుకులు గ్రామంలో ఎక్కడ ప్రభుత్వ భూములు మరియు ఖాళీ జాగాలు స్మశాన వాటికలను అక్రమంగా ఆక్రమణ చేస్తూ, వీరి చేస్తున్న అక్రమాలను దౌర్జన్యాలను మాజీ సర్పంచ్ పై మోపుతున్నారు. 30 సం క్రితం ఎవరో, ఎవరికో అమ్మిన భూముల సైతం వారి కన్నుసన్నులల్లో అమ్మిన వారికి బలవంతంగా తిరిగి ఉచితంగా కట్టబెట్టుతూ, మీకు ఏమి జరిగిన మేము మీకు హామీగా, అండగా ఉంటాము అని హామీ ఇస్తూ వారి మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారు. మైనర్ పిల్లలు ఆడుకుంటుంటే ఉద్దేశ్య పూర్వకంగా ఆ పిల్లలుపై రేపు కేసులు పెట్టి అభంసుభం తెలియని చదువుకొనే పిల్లవాని జీవితం నాశనం చేశారు. కట్టుబోయిన గంగయ్య తండ్రి లేట్ తిరుపాలయ్య (వైస్సార్సీపీ పార్టీ) గ్రామంలోని లైను కాలువను ఆక్రమించి వ్యవసాయ భూమిగా తీర్చుకొని సాగు చేసుకుంటూ, పోలం గుండా ఎవరిని పోనీయకుండా దౌర్జన్యం చేస్తున్నాడు. వైస్సార్సీపీ పార్టీ నాయుకులు ఆగడాలు తొందరగా కట్టడి చేస్తే తొందరగా బోనుపల్లి గ్రామం సస్యశ్యామలంగా ఉంటుంది అని తెలిపారు.

## అంకమ్మగుడి కేంద్రంలో పోషణ మాసోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** అంగన్‌వాగడి కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి తెలిపారు. గూడూరు అర్బన్ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంకమ్మగుడి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లి ఇచ్చే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తి పెరగడమే కాక ఆరోగ్యంగా శ్రేయస్కారంగా ఉంటుందన్నారు. బిడ్డకు తల్లి మురిపాలు మొదటి టీకా లా పనిచేస్తుందని తెలిపారు. ప్రాథమిక బాల్య సంరక్షణ విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు. రెండు సంవత్సరాలు వచ్చే అంతవరకు ఆహారంతో పాటు తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలన్నారు. ఏడవ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం బాలామృతం అనుబంధ పోషకాహారంతో పాటు నెలకు 25 గుడ్లు రెండున్నర లీటర్ల పాలు రెండుసార్లు టేక్ హోమ్ రేషన్ అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మూడు సంవత్సరాలు పూర్తి అయ్యేంతవరకు అందజేస్తున్నారని అది బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజనమ్మ, అంగన్‌వాడి వర్కర్ ఉమ సహాయకురాలు ఆదిలక్ష్మి, ఆశా వర్కర్లు తల్లులు యువత పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే నెలవల



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు దసరా కానుకను ఇస్తోందని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో రిక్షా/ మాక్సీ క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి ప్రభుత్వం 15 వేలు జమ చేయనుండటంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఒక వైపు కంపెనీలు తెస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఇటు సంక్షేమం అటు అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని అన్నారు. స్త్రీ శక్తి పథకం అమలుతో ఆదాయం తగ్గిన ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ఆటో డ్రైవర్లకు సేవలో పథకం అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు 436 కోట్లు జమ అవుతుందన్నారు. అలాగే వాహన యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్మయి, ఆర్టీవో అనిల్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, పచ్చవ మాధవ నాయుడు, చిట్టేటి పెరుమాళ్, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, లాయర్ సుధాకర్ రెడ్డి, సిఐటియు నాయకుడు కే లక్ష్మయ్య, సిపిఎం నాయకుడు ఇలప నాగేంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆటో డ్రైవర్ అన్న సేవలో కార్యక్రమంలో భాగంగా చిల్లకూరు హై వే నుండి ఆదిశంకర కళాశాల వరకు ఆటో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో



అభివృద్ధి సంక్షేమాలను చేపట్టిందన్నారు. మహిళలకు స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందువలన ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడకూడదని వారి కుటుంబాలకు భరోసాగా 15000 అందించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఎన్నికల పథకాలలో ఈ హామీ లేనప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్రైవర్ల కోసం ఈ పథకాన్ని అమలులోకి తెచ్చారని పేర్కొన్నారు. టౌన్ లో 352 మందికి గాను 52 లక్షల 80 వేలు రూరల్ మండలం లో 722 మందికి గాను 1 కోటి 8 లక్షల 30 వేలు, చిల్లకూరు మండలం నందు 522 మందికి గాను 78 లక్షల 30 వేలు, కోట మండలం నందు 337 మందికి గాను 50 లక్షల 55 వేలు వాకాడు మండలం నందు 247 మందికి గాను 37 లక్షల 5 వేలు చిట్టమూరు మండలం నందు 275 మందికి గాను 41 లక్షల 25 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 2455 మందికి గాను 3 కోట్ల 68 లక్షల 25 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. గత ప్రభుత్వం రూ.10వేలు మాత్రమే అందించేదని, కూటమి ప్రభుత్వం రూ.15వేలు అందిస్తుంది అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల అమలు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలను అమలు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవ పథకం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.15వేల ఆర్థిక సాయం అందించే కార్యక్రమాన్ని అక్టోబర్ 4వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని కూటమి నేతల ఆధ్వర్యంలో నగరంలోని నాగయ్య కళాక్షేత్రంలో చేపట్టారు. శనివారం భారతీయ జనతా పార్టీ నార్త్ మండలాధ్యక్షులు లిఖిష్ కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక మురుకంబట్టు వద్ద ఆటో డ్రైవర్ల సేవ పథకం కార్యక్రమంపై ప్రజలతో పాటు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించ డంలో భాగంగా కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా ఆటోలకు స్టిక్కర్లను అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు విచ్చేసి ఆటోలకు సంక్షేమ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలను గూర్చి తెలియజేసే స్టికర్లను అంటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారని, చిత్తూరుకి రైల్వే శాఖ ద్వారా డబ్లింగ్ లైను ఏర్పాటు, సిక్స్ లైన్ రోడ్డు, చిత్తూరు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తూ జిల్లాను అభివృద్ధి దిశగా నడిపిస్తారన్నారు. ప్రధాని మోదీ దసరా కానుకగా చిత్తూరు జిల్లాకు రెండు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయడం అభినందనీయమ న్నారు. నార్త్ మండల అధ్యక్షులు లిఖిష్ కుమార్ కూటమి ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయము న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సి బాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవికుమార్, బిజెపి నాయకులు చిన్ని, అఖిల్, శీన, కుట్టి ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రాథమిక బోధన పద్ధతులపై శిక్షణ అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నూతన ఉపాధ్యాయులు అవసరమైన ప్రాథమిక బోధన పద్ధతులలో శిక్షణ అవసరమని, తద్వారా విద్యార్థులకు మెరుగైన నైపుణ్యాలను అందించేందుకు సాధ్యమవుతుందని స్టేట్ అబ్జర్వర్ మదాలస అన్నారు. శిక్షణలో భాగంగా శనివారం రెండవ రోజు డీఎస్సీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు జీవకోనలోని విశ్వం హైస్కూల్లో నిర్వహించారు. ఇందులో నూతన ఉపాధ్యాయులకు మోడల్ లెసన్స్, టీచర్స్ హ్యాండ్ బుక్స్, నూతన టెక్స్ట్ బుక్స్, స్టూడెంట్ అసెస్మెంట్ బుక్లెట్స్, 5 క్లాస్ రూములలో పై విషయాలపై శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమానికి స్టేట్ అబ్జర్వర్ మదాలస, డివైఈవో మహేశ్వర రావు, ఎంఈఓ లు బాలాజీ, జనార్దన్ రాజు, ప్రేమలత , అసిస్టెంట్ అలెస్కో మీనాక్షి పాల్గొన్నారు. సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి కేడీ సారధి క్లాస్ రూమ్స్ లను పరివేక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 13 మందిచే 249 మంది ఉపాధ్యాయులకు శిక్షణను అందిస్తున్నారు. అలాగే సాయంత్రం ఫిజికల్ డైరెక్టర్ లచే మాస్ డ్రిల్ నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అన్ని డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి, ఎన్.విశ్వచందన్ రెడ్డి కల్పించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**తిరుమల క్రైమ్ మేజర్‌న్యూస్:** తిరుమల కళ్యాణకట్ట ఓపెన్ షెడ్డు వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు సమాచారం మేరకు సుమారు 80 ఏళ్ళు వయసు గల గుర్తుతెలియని వ్యక్తి తిరుమల ప్రధాన కళ్యాణకట్ట ఓపెన్ షెడ్డులో స్పృహతప్పి పడిపోయాడు. స్థానికులు గమనించి 108 కు సమాచారం ఇవ్వగా వారు అశ్విని ఆసుపత్రికి తరలించారు. డ్యూటీలోని డాక్టర్లు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం రుయా ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, తెల్లని ఫుల్ షర్టు పసుపు రంగు పంచ ధరించి ఉన్నాడు. మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిస్తే తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఈ క్రింది 9440796769, 9440796771 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఆటో కార్మికులు కూడా ప్రజా సేవకులే-ఎమ్మెల్యే భాను

**నగరి లో ఆటో వాలా భారీ ర్యాలీ**



**నగరి మేజర్‌న్యూస్ :** నగరిలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా ఆటో కార్మికులకు రూ.15 వేలు వారి అకౌంట్ లో జమ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆటోవాలా డ్రస్ కోడ్ తో ఆటోతోలుతూ ఆటోవాలా గా మారిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నుండి బయట కాలు పెడితే గుర్తుకొచ్చేవారు ఆటోవాలా అని, ఒక ఊరిలో తెలియని అడ్రస్ కు వెళ్లాలంటే సహాయం. చేసేది ఆటోవాలాలు అని తెలిపారు. అయప్రతి ఒక్కరికి ఒక విద్యార్థి నుంచి కుటుంబం, వృద్ధులు, మహిళలు ప్రతిఒక్కరికి ఉపయోగపడి, వారిని జాగ్రత్తగా వారి వారి గమ్యస్థానానికి చేర్చడంలో ఆటోవాల పాత్ర కలకమని తెలిపారు. అలాంటి వారికి ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారికి అండగా నిలుస్తున్నదని గుర్తు చేశారు. ఆటో కార్మికులు సైతం ప్రజా సేవకులని, ఉదయం నుంచి రాత్రి వరకు చాలా కష్టపడతారని, వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా వారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు గుర్తు చేశారు.


**పత్రికా ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం. 210/2020/జి1

పురపాలక సంఘ కార్యాలయము, గూడూరు, తేది:01-10-2025.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన జి.ఓ.యం.యస్.నెం.10 యం.ఎ & యు.డి డిపార్టుమెంట్‌తేది:08-01-2020న ఇచ్చిన అనధికార లేఅవుట్స్ మరియు ప్లాట్స్ ను క్రమబద్ధీకరించుకొను జి.ఓ.ను రివైజ్ చేస్తూ జి.ఓ.యం.యస్.నెం.134 యం.ఎ & యు.డి. డిపార్టుమెంట్, తేది:26-06-2025న జి.ఓ.ను జారీ చేస్తూ తేది 30-06-2025 వరకు గల అనధికార లేఅవుట్ లను క్రమబద్ధీకరించుకొనుటకు అవకాశం కల్పించియున్నారు. అందులో భాగంగా, ఈ క్రింది తెలిపిన ఐ.పి.యల్.పి.

| క్రమ సంఖ్య | రెవిన్యూ గ్రామము | సర్వే నెం. | విస్తీర్ణం | IPLP No |
|---|---|---|---|---|
| 1. | దివిపాళెం, వేములపాళెం | 176/A,177/B | 1.24 సెంట్లు | IPLP2020/TUDA/GDR/000037 |
| 2. | పోటుపాళెం | 675/B1B,675/B1D,675/B1E,675/B1F | 1.36 సెంట్లు | IPLP2020/TUDA/GDR/000038 |

లను జి.ఓ.నెం.5 యం.ఎ & యు.డి. డిపార్టుమెంట్, తేది 11.01.2025 ననుసరించి గూడూరు పురపాలక సంఘపరిధిలోని అనధికార లేఅవుట్స్ ను ఇన్ ప్రిన్సిపల్ లేఅవుట్స్‌ను తయారు చేసి ఆమోదము తెలిపియున్న లేఅవుట్‌లను పై తెలిపిన జి.ఓ.యం.యస్. నెం10 యం.ఎ & యు.డి. డిపార్టుమెంట్ తేది:08.01.2020 మరియు రివైజ్ జి.ఓ.యం.యస్.నెం.134 యం.ఎ & యు.డి. డిపార్టుమెంట్, తేది 26.06.2025 నందలి రూల్ నెం. 8(ii) ప్రకారం తగు సూచనలు సలహాలు మరియు అభ్యంతరములు ఏదైనా ఉన్నచో ఈ దినము నుండి 15 దినములలోపు గూడూరు పురపాలక సంఘ కార్యాలయ పని వేళలలో వ్రాతపూర్వకముగా తెలియజేయగలవారని కోరడమైనది.

కమీషనరు/- గూడూరు పురపాలక సంఘము

# ఆటో డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం నియోజకవర్గంలో 547 మంది ఆటో డ్రైవర్లకు రూ.86 లక్షలు నగదు జమ**

**కడ పీడీ వికాస్ మర్మత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వశక్తితో జీవనం సాగించే ఆటో డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కాపాడుకుంటూ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. కుప్పం నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద





ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ పీడీ వికాస్ మరమత్, చిత్తూరు ఆర్టీఓ సునీల్ కుమార్, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, జిఎం రాజు ఏఎంసీ చైర్మన్, విజీ ప్రతాప్ కుమార్ రెస్కో చైర్మన్, సెల్వరాజ్ మున్సిపల్ చైర్మన్, ఆటో డ్రైవర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు నియోజకవర్గంలో 574 మంది ఆటో డ్రైవర్లకు రూ.86లక్షలు నగదు నేరుగా ఖాతాల్లో జమ చేయబడ్డాయని తెలిపారు. అర్హులైన వారు జాబితాలో లేకపోతే వారిని చేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా అనుసంధాన సమస్యల కారణంగా కొందరు అనర్హులుగా తేలిన అవకాశం ఉందని, వార్డు, గ్రామ సచివాలయాల్లో ఫిర్యాదులు స్వీకరించి సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ తెలిపారు. ఆటోడ్రైవర్లకు సరైన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహక మొత్తాన్ని ఆటో రిపేర్లు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్లకు



వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. కడపిడి మాట్లాడుతూ పేదల అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని 574 మంది ఆటో డ్రైవర్లకు గాను రూ. 86 లక్షల రూపాయలు నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్లను సేవలో పథకంలో భాగంగా సంవత్సరానికి ప్రతి ఆటో డ్రైవర్‌కు 15వేలు రూపాయలు అందించే కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దాదాపు 3కోట్లు రూపాయలను ఆటో డ్రైవర్లుకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ అందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 1883





మందికి పథకంతొ లబ్ది పొందాలని కోరారు. ఎన్నికలు ముందు శ్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రవేశ పెట్టగా ఆటో డ్రైవర్లు నష్ట పోకూడదని 15000 ఇచ్చే కార్యక్రమాన్ని పెట్టిన ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఊరందూరు నుంచి ఎస్ఎల్వి కళ్యాణ్ మండపం పానగల్ వరకు స్వయంగా ఆటో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నడిపారు. ఎమ్మెల్యే వెంట ఆటోలు, ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యేని సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి ఆటో డ్రైవర్లతో కలిసి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. కుడి చేత్తో పది ఇచ్చి ఎడమ చేత్తో వంద లాగేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంతలలో పడి ఆటోలకు జరిగిన ప్రమాదాలకు లెక్కలేదు. పోయిన ప్రాణాలు ఎన్నో ఆటోలు రిపేర్లకు వేలకు వేలు ఖర్చు చేయలేక ఆటోలు అమ్ముకున్నారు. గతంలో గ్రీన్ ట్యాక్స్ పేరుతో బాదేశారు. వైసీపీ హయాంలో గుంతలు పూడ్చే దిక్కు లేదు. మరీ శ్రీకాళహస్తిలో అయితే ఆటో డ్రైవర్లను చాలా ఇబ్బంది పెట్టారు, ఆటోలను ధ్వంసం చేశారన్నారు. నేడు శ్రీకాళహస్తిలో ఏ భయం లేకుండా ఆటో నడుపుతున్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఎవరైనా బెదిరించి ఇబ్బంది పెడితే తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా శనీశ్వర స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రాంగణంలో గల శనీశ్వరస్వామికి ప్రత్యేక తైలాభిషేకం, హారతులు, నైవేద్యంలను ఆలయ అర్చకులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** గంగాధర నెల్లూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మండల పార్టీ అధ్యక్షులు స్వామి దాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే విఎం థామస్ పాల్గొని ఒక కోటి నలబై లక్షల నాలుగు వేలు రూపాయల చెక్కును ఆటో డ్రైవర్లకు అందించారు. ఎమ్మెల్యే విఎం.థామస్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ స్త్రీ శక్తి పథకంతో స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం తీసుకురావడంతో మహిళల మన్ననలు పొందుతూ కుల మతాలకతీతంగా ప్రశాంతంగా సాగిపోతున్న మన ప్రభుత్వంపై బురదల్లే ప్రయత్నం కొందరు చేస్తున్నారని ముందుజాగ్రత్త అవసరంన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలను అందించడం జరుగుతోందని, హామీలు ఇచ్చి నిలబెట్టుకోవడం ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమని, నియోజకవర్గంలో 936 ఆటోలు ఉన్నాయని వారికి ఈ ఆటో డ్రైవర్ల సేవలో సంవత్సరానికి ఒక కోటి 40 లక్షల 40 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఇది కాకుండా ఇంకా ఎవరికైనా ఈ పథకం ద్వారా లబ్ధి పొందని వ్యక్తులు ఉంటే మళ్లీ అప్లై చేసుకోవచ్చు అని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.



# గంగమ్మ ఆలయ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి: మేయర్

**ఆలయాభివృద్ధికి రూ.5లక్షలు అందించిన మేయర్ కుటుంబ సభ్యులు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రామ దేవత గంగమ్మ ఆలయ అభివృద్ధి అవసరాల నిమిత్తం ప్రవేటు స్థలం కొనుగోలు



కోసం రూ.5లక్షలు విరాళం టిటిడి మాజీ చైర్మన్ మా పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా అందివ్వడం సంతోషంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైష్ణవి హాస్పిటల్ అదినేత తన భర్త డాక్టర్ మునిశేఖర్, ఇతర తమ కుటుంబ సభ్యులతో కలిపి తమ విరాళాన్ని ఆలయ ఈఓకి కరుణాకర్ రెడ్డి చేతులు మీదుగా అందించారు. మేయర్ డాక్టర్ శిరీష మీడియాతో మాట్లాడుతూ మన అందరి గ్రామ దేవత గంగమ్మ ఆలయ అవసరాల కోసం ఆలయానికి అనుకుని ఉన్న ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేయడానికి అవసరమైన నిధులు కోసం ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో గంగమ్మ భక్తులుగా మా కుటుంబం కూడా భాగస్వామ్యం కావాలని బావించి ఐదు లక్షల రూపాయలు ఆలయ ఈఓకి అందివ్వడం జరిగింది. స్థలం కొనుగోలు కోసం ఈ విరాళాన్ని వినియోగించాలని అధికారులను కోరారు. భూమన కరుణాకర్ రెడ్డి చేతులు మీదుగా ఇవ్వాలని ఎందుకు నిర్ణయించుకున్నామంటే గంగమ్మ ఆలయ అభివృద్ధి కోసం వారు తీసుకున్న నిర్ణయాలు, కృషి కారణంగానే వారి చేతులు మీదుగా అందివ్వడం సముచితంగా ఉంటుందని భావించాము. భూమన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆలయానికి ఆనుకుని ఉన్న కొంత ప్రవేటు స్థలం కొనుగోలు చేస్తే ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాలకు ఉపయోగంగా ఉంటుందని సంకల్పించారు. సాంకేతిక కారణాలతో ఆగిన ఈ మంచి కార్యక్రమం నేడు ముందుకు సాగుతుందంటే నాడు భూమన చేసిన సంక ల్పం. ఆనాడే మా కుటుంబం మనం కూడా ఈ కృషిలో భాగస్వామ్యం కావాలని నిర్ణయం తీసుకున్నది. ఈ రోజుకు అది జరగడం ఆనందంగా ఉంది. కరుణాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా టిటిడి చైర్మన్‌గా ఉన్నప్పుడు రోజు రోజుకు భక్తులు సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఆలయ అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి మా పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడి తిరుపతి గంగ జాతరకు అధికారిక గుర్తింపు ఇవ్వడం, ఆలయ జీర్ణోద్ధరణ , విస్తరణ పనులు , ప్రహరీ నిర్మాణం పూర్తి చేశారు. దాతల సహకారంతో వజ్ర కిరీటం అమ్మవారికి చేయించారు. స్వయాన శ్రీనివాసుని చెల్లెలు అయినందున తిరుమల బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించడానికి వచ్చినప్పుడు మొదట గంగమ్మను దర్శనం చేసుకున్న తర్వాత తిరుమలకు వెళ్ళే మంచి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి. ఈ మంచి సాంప్రదాయాన్ని నేటి ప్రభుత్వం కూడా కొనసాగిస్తే బాగుంటుంది. తిరుపతిలోని ప్రజలు కూడా గంగమ్మ దేవాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ గురుమూర్తి, డాక్టర్ హేమకుమార్ రెడ్డి, డాక్టర్ హరిబాబు, డాక్టర్ రమేష్, మునయ్య, సురేష్‌యాదవ్, చింతా రమేష్, అంకయ్య, వెంకటేష్, బత్తయ్య, పురుషోత్తం, సూరి, ఆదినారాయణ పాల్గొన్నారు.

# సేవకు పట్టం..

(మొదటిపేజీ తరువాయి)



**ఉన్నత కుటుంబం నుంచి ప్రజా సేవకు...** డాక్టర్ సురేష్ బాబు తాతగారు బంగారుస్వామి నాయుడు ఒక భూస్వామిగా, రాజకీయ నాయకుడిగా ప్రజలలో బాగా గుర్తింపు ఉన్న వ్యక్తి...ఆయన 1964 కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసారు. డాక్టర్ సురేష్ బాబు తండ్రి స్వర్గీయ బి.ఆర్ దొరస్వామి నాయుడు చిత్తూరు జిల్లాలోనే పేరు మోసిన వ్యక్తి. ఒక ఎమ్మెల్యేగా, వకీలుగా కుప్పం ప్రాంతంలో విశేషంగా సేవ చేయ్యడమే కాకుండా అశేష అభిమానుల్ని సంపాదిచ్చుకున్న వ్యక్తి బి.ఆర్. దొరస్వామి నాయుడు.

శాంతిపురం మండలంలోని ఓ గ్రామానికి చెందిన భూస్వామి బంగారు నాయుడు కుమారుడే మాజీ ఎమ్మెల్యే దొరస్వామి నాయుడు.. దొరస్వామి నాయుడుకు మూడో సంతానమే డాక్టర్ సురేష్ బాబు.తన తండ్రి కుప్పం ఎమ్మెల్యేగా చేసినా..ఉన్నత కుటుంబం నుంచి వచ్చిన.. ఎక్కడ తణుకు బెనుకు లేకుండా సాధారణ వ్యక్తిగా ఎదిగారు సురేష్ బాబు. విద్యార్థి దశ నుంచే తాను కోరుకున్న వైద్య వృత్తిని ఎంచుకొని ఎంబీబీఎస్ లో చేరారు. బి.ఆర్ దొరస్వామి నాయుడుకి మూడవ సంతానం అయిన డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు చిన్నప్పటి నుంచి వారి నాన్న గారి సేవాగుణం మరియు నాయకత్వాలను చూసి పెరిగిన వ్యక్తి కాబట్టి చిన్నపట్టి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నారు. పాఠశాలలో స్కూల్ లీడర్ అవడమే కాకుండా ఎంబీబీఎస్, ఎంఎస్ చేసే సమయంలో 2004-2006 మధ్యలో జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (ఏపీజేయుడిఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా విశేష సేవలు చెయ్యడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా "ప్రైవేటైజేషన్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్" కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమానికి నాయకత్వం వహించారు.అక్కడే అతని పోరాటానికి బీజం పడింది. అక్కడి నుంచి ఎంబీబీఎస్ పూర్తిచేసుకుని కుప్పం పట్టణంలో ఓ క్లినిక్ ను ఏర్పాటు చేసుకుని అతి తక్కువ ధరలకు వైద్యం అందిస్తూ ప్రజల నోట్లో నాలుకలా మెలుగుతున్నారు. ఏఐసీసీ నెంబర్‌గా, డిసిసి అధ్యక్షులుగా, కుప్పం కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఎన్నో పదవులు అలంకరించారు. 2023లో ఎన్నికల ముందు టిడిపికి ఆకర్షితులైన డాక్టర్ సురేష్‌బాబు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో టిడిపిలో చేరారు.

**ప్రజాసేవే ఆయన మార్గం....** ఉన్నత కుటుంబం నుంచి వచ్చిన ఎలాంటి హోదాల ప్రదర్శించకుండా సాధారణ వ్యక్తిగా జనంలో మెలిగారు.. విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేస్తూ ప్రజలు వచ్చి తనకు ఏ సమస్య అన్న.. అధికారులుకు, నాయకులకు చెప్పి సమస్యలు పరిష్కరించేవారు. అంతేకాకుండా కుప్పంలో ఏర్పాటు చేసిన తన క్లినిక్‌లో తక్కువ ధరలకు వైద్య సేవలు అందిస్తూ... గ్రామాల్లో సైతం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ అందరి నోట 'శభాష్ సురేష్ బాబు ' అనిపించుకున్నారు. ఈ సేవ పోరాటాలలో కొన్ని మార్లు ఎదురు దెబ్బలు తగిలిన ఎక్కడ వెరవకుండా తనిపని తాను చేసుకుంటూ ప్రజాసేవకే అంకితమయ్యారు.

**సేవకు పట్టం....** ఎక్కడ సమస్య ఉంటే అక్కడ సురేష్ బాబు ప్రత్యక్షమై ప్రజల తరఫున నిలబడి పోరాడుతారనే నమ్మకాన్ని కుప్పం జనంలో సురేష్‌బాబు నిలబెట్టుకున్నారు. ఎవరు ఆపద అని తలపు తట్టిన ఏనాడు కాదనలేదు. తన తండ్రి దొరస్వామి నాయుడు గుణాన్ని పునికి పుచ్చుకున్న సురేష్ బాబు ఆయన మార్గంలోని ఇప్పటికీ నడుస్తున్నారు. ఓమారు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై ఎన్నికలలో పోటీ చేసి ఓడిన ఎక్కడ వెను తిరిగి చూడకుండా ప్రజాసేవలోనే నిలబడ్డారు. వైద్యరంగంలో ఓవైపు రాజకీయంలో మరోవైపు, ప్రజా సేవలో ఇంకోవైపు ఇలా అన్ని మార్గాలు అతను ప్రజాసేవకే అంకితమయ్యారు.

**అంకిత భావానికి పట్టం....** కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన డాక్టర్ సురేష్ బాబు 2023లో తెలుగుదేశం భావాలు నచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక మేరకు టిడిపిలో చేరారు. చేరిన నాటి నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ వ్యవహారాలలో చురుగ్గా పాల్గొన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ నలుగురిలో కలిసి తెలుగుదేశం 2024 ఎన్నికలలో భారీ మెజార్టీకి తన వంతు కృషి చేశారు. ఆయన కృషి అంకిత భావం విద్యావేత్త కావడం వీటన్నిటిని పరిగినలోకి తీసుకున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు డాక్టర్ సురేష్ బాబుకు **పిఎంకె ఉడ (పలమనేరు, మదనపల్లి, కుప్పం ప్రాంతాల అభివృద్ధి మండలి)** చైర్మన్ సముచిత స్థానం కల్పించి సురేష్ బాబును పిఎంకె కూడా చైర్మన్‌గా ఎంపిక చేశారు.

**అభిమానుల్లో హర్షాతి రేకాలు....** వైద్యుడు, విద్యావేత్త ప్రజా సేవకుడు డాక్టర్ సురేష్ బాబుకు పిఎంకె ఉడా చైర్మన్ దక్కడం పట్ల ఆయన అభిమానులు, టిడిపి శ్రేణులు కుప్పం జనంలో హర్షాతి రేకాలు వ్యక్తమవుతున్నాయి. మంచి మనిషి సౌమ్యుడు ప్రజా నాయకుడికి ఇలాంటి పదవి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు. అసలైన ప్రజా నాయకుడికి తగిన పదవిరావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో పలమనేరు, మదనపల్లి, కుప్పం ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షిస్తున్నారు.

**రేపు ప్రమాణ స్వీకారం....** పిఎంకె ఉడ చైర్మన్‌గా ఎంపికైన డాక్టర్ సురేష్ బాబు సోమవారం మదనపల్లిలో పదవీ బాధ్యతులు చేపట్టనున్నారు. ఇప్పటికే పార్టీ



శ్రేణులు ఆయన ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. సురేష్‌బాబు రాష్ట్రం మొత్తం తిరిగి ముఖ్యమంత్రి, మంత్రులు తన ప్రమాణ స్వీకారానికి రావాలని ఆహ్వానించారు. పెద్దఎత్తున మంత్రులు ఎమ్మెల్యేలు మండల స్థాయి నాయకులు పార్టీలో వివిధ హోదాల్లోని ప్రజా నాయకులు, ఆయన అభిమానులు సోమవారం మదనపల్లికి చేరుకోనున్నారు.

**రుణం తీర్చుకుంటా....** తనకు పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పదవి రావడానికి కారణమైన కుప్పం ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని డాక్టర్ సురేష్‌బాబు చెప్పారు. తమ కుటుంబం మొదటి నుంచి ప్రజాసేవకే అంకితమైందని ఇంకపై కూడా ప్రజాసేవలోనే ఉంటానని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన బాటలో నడుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజాసేవలోనే ఉంటానని చెప్పారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తన వద్దకు 24 గంటలు రావచ్చని తన వంతు సహాయం చేసేందుకు కుప్పం ప్రజలకు ముందుగా ఉంటారని భరోసా ఇచ్చారు.

# స్వర్ణాంధ్ర-ఏ2047 మిషన్‌లో నిర్లక్ష్యం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణభారత మిషన్‌కు అనుగుణంగా స్వర్ణ ఆంధ్ర-ఏ2047 మిషన్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్ర అభివృద్ధి దిశగా విస్తృత ప్రణాళికతో సాగుతున్న ఈ మిషన్‌లో జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, యంగ్ ప్రొఫెషనల్స్‌కు బాధ్యతలు అప్పగించారు. అధికారిక వివరాల ప్రకారం, గ్రామ సర్వేయర్లలో 45శాతం మహిళా సంరక్షక కార్యదర్శులు, పట్టణ ప్రణాళిక కార్యదర్శులు 45 శాతం, విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్లు 5 శాతం నియమించబడ్డారు. ఈ మిషన్ లక్ష్యం-2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రంగా తీర్చిదిద్దడం. అయితే, కొంతమంది మహిళా కార్యదర్శుల నిర్లక్ష్య వైఖరి, మరియు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ మిషన్ పనితీరుపై ప్రశ్నార్థక చిహ్నం ఏర్పడింది. పలమనేరు నియోజకవర్గ కమిటీలో ఎక్కువమంది మహిళలు ఉన్నప్పటికీ, వారిలో కొందరు చుట్టూ తిరిగి హాజరు చూపుగా మాత్రమే వస్తున్నారని, కొందరు పూర్తిగా ఇళ్లకే పరిమితం అవుతున్నారని స్థానిక వర్గాల సమాచారం. పలమనేరు కమిటీలోని ఒక మహిళా కార్యదర్శి దురుసు ప్రవర్తన కారణంగా ఆమెను తన మాతృ శాఖకు బదిలీ చేసినట్లు సమాచారం. ఇదే విధమైన ఫిర్యాదులు చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు నియోజకవర్గాల నుండీ వస్తున్నాయని స్థానిక అధికారులు పేర్కొన్నారు. పనిలేని పరిస్థితి, సమన్వయ లోపం. టీం లీడర్ల వాపోతు ప్రకారం, ప్రస్తుతం కమిటీలలో ఎటువంటి స్పష్టమైన పని లేకపోవడంతో కొందరు కార్యదర్శులు కార్యాలయాలకు రావడం మానేశారు. "పని వుందా? లేదుగా!" అంటూ ఎదురుతిరుగుతున్నారని, పైగా "మేము పర్మినెంట్ ఉద్యోగులం, మీరు కాంట్రాక్టు వాళ్లు, అడగడం ఏంటి?" అంటూ తీరుతెన్నులు ప్రదర్శిస్తున్నారని టీంలీడర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**సర్వేపనుల్లో నిలకడ లేక ప్రజల ఇబ్బందులు...** స్వర్ణ ఆంధ్ర



మిషన్ కింద భూసర్వే, రీ-సర్వే పనులు నిరంతరంగా సాగాలి. అయితే సర్వేయర్లు, టెక్నికల్ స్టాఫ్, మరియు ఫీల్డ్ టీంల మధ్య సమన్వయం లోపించడంతో పలు మండలాల్లో సర్వేలు నిలిచిపోయాయి. ఫలితంగా, భూమి వివాదాల పరిష్కారం కోసం ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది.చిత్తూరు జిల్లా ప్రజలు ఈ మిషన్‌ను ఎంతో ఆసక్తిగా చూసినా, ప్రస్తుతం జరుగుతున్న నిర్లక్ష్య ధోరణి పై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. "మిషన్ అంటే కేవలం హాజరు కాకుండా ప్రజలతో మమేకమై పని చేయడం. కానీ కొందరి కారణంగా మొత్తం వ్యవస్థే విమర్శలకు గురవుతోంది" అని పలువురు సీనియర్ అధికారులు తెలిపారు.

**ఉన్నతాధికారుల స్పందన అవసరం....** ప్రస్తుతం ఈ వ్యవహారం జిల్లా స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. పలమనేరు, చిత్తూరు, పూతలపట్టు, జిడి నెల్లూరు నియోజకవర్గాల్లోని టీం లీడర్లు అధికారులకు నివేదికలు సమర్పించనున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని టీం సభ్యులు కోరుతున్నారు. "స్వర్ణ ఆంధ్రఏ2047" లక్ష్యం ప్రజల భాగస్వామ్యంతో సాధ్యమవుతుంది. కానీ పర్యవేక్షణ లేకపోతే మంచి ప్రణాళికలు కూడా ఫలించవు" అని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# తిరుమలలో భారీ వర్షం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో భారీగా వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి వరుణ దేవుడు ఎడ తెరిపి లేకుండా వర్షాన్ని కురిపిస్తూ ఉన్నాడు. అసలే ఉదయం సమయంలో చల్లగా ఉండే తిరుమల వరుణుడి రాకతో చలి తీవ్రత పెరిగింది. భక్తులు కొద్దిపాటి ఇబ్బందులకు గురి అయిన ప్రకృతి ఇస్తున్న చల్లదనాన్ని ఆస్వాదిస్తున్నారు. తిరుమలలో రోడ్లు అన్ని వర్షపు నీటితో నిండి పోయాయి. భారీగా కురిసిన వర్షానికి నాలుగు మాఢ వీదులు జలమయం కాగా... స్వామి వారి దర్శనానికి వెళ్ళిన భక్తులు, స్వామి వారి దర్శనం అనంతరం బయటకు వచ్చిన భక్తులు వర్షానికి తడిచి ముద్ద అయ్యారు. స్వామి వారి దర్శనం తరువాత వెలుపలకు వచ్చిన భక్తులు తమ వసతి గృహాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అకాల వర్షంతో తిరుమలలో వాతావరణం మరింతచల్లగా ఆహ్లాదకరంగా ఉండడంతో భక్తులు చల్లదనాన్ని ఏంజాయ్ చేశారు. ఇక ఘాట్ రోడ్డులో ప్రయాణించే భక్తులు జాగ్రత్త వహించాలని విజిలెన్స్ అధికారులు సూచిస్తున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్లమెంటరీ ఎఫైర్స్ సహాయ మంత్రి ఎల్.మురుగన్, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం, తమిళ్‌నటుడు సతీష్ లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు తీర్థప్రసాదం అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## వన వేణుగోపాలస్వామికి అభిషేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆదారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది.

## గ్రద్ద గుంట గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు



**తడ, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గ్రద్ద గుంట గ్రామంలో సూళ్లూరుపేట పట్టణంలో ఉన్న అమెరికన్ లేజర్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కుప్పం పాటి కాటయ్య పాల్గొన్నారు ప్రజలు దాదాపు 80 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు సర్పంచ్ కాటయ్య మాట్లాడుతూ గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ యాజమాన్యానికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయులు యాదవ్, కృష్ణ స్వామి రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవ పథకాన్ని ప్రారంభించిన శాప్ చైర్మన్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అదేశాను సారం ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం కార్యక్రమాని శనివారం పట్టణంలోని ట్రావెల్ బంగ్లాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాప్ చేర్మెన్ రావినాయుడు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లను చిత్త శుద్ధితో ఆదుకొని అరుహులైన డ్రైవర్ల అందరికి 15000 రూపాయలు చెప్పున తమ ఖాతాలో జమచేసి ఆదుకుందని. నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా బాబురెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లు మాట్లాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా బాబురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణాపురం జలాశయం గేట్లు ద్వారా నీటి విడుదల



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయంలో గతంలో కురుస్తూ వర్షాలకు పూర్తిస్థాయిలో నిండడంతో ఒక గేట్ ద్వారా 30 సెంటీమీటర్లు ఎత్తున లేపి నీటిని విడుదల చేశారు. కుడి ఎడమ కాలవ ద్వారా 16 చెరువులకు నీటిని విడుదల చేశారు. అర్ధరాత్రి 11 గంటలకు తర్వాత 50 సెంటీమీటర్లతో ఒక గేటు ద్వారా విడుదల చేయడం జరుగుతుంది నీటిపారుదల శాఖ డి ఈ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలాశయం పరిసర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో నీటిని గేట్ ద్వారా విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై (మునికృష్ణయ్య) ఏఇ భాస్కర్ రాజు, సిబ్బంది వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

## బిడ్డ తల్లి ఆరోగ్యం కోసం పోషణ మసోత్సవం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** పోషణ మాసోత్సవంలో భాగంగా చిల్లకూరు, కొమరావారిపాలెం అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి, సూపర్‌వైజర్ రేణుకమ్మ, పద్మ పాల్గొని బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు. పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పోషకాహారం ప్రాధాన్యతపై తల్లులకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హైమావతి, ముత్యాలమ్మ, సుశీలమ్మ, చంద్రకళ, ప్రసన్న, కమల, ఆయా వి భవాని, ఆశలు. ఆరోగ్య సిబ్బంది బాలింతలు. గర్భవతులు పాల్గొన్నారు.

# హామీల అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే

- ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం.
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను పూర్తి చేయడంతో పాటు ఆటో డ్రైవర్లకు కూడా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందడుగు వేసిందని అన్నారు. శనివారం కుప్పం చెరువు కట్ట నుండి బస్టాండ్ వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఆటోడ్రైవర్లు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని తమ ప్రియతమ నాయకులు కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆటోడ్రైవర్ల కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకంలో భాగంగా ఒక్కొక్కరికి రూ.15వేలు లబ్ధి మొత్తాన్ని శనివారం నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయడం ఒక చారిత్రాత్మకమైన చర్యగా నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసిందని ఇప్పటికే పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమం కోసం "ఆటో డ్రైవర్ సేవలో" పథకానికి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఆర్థిక భారమయినా, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నారా చంద్రబాబునాయుడు ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పీ.ఎస్ మునిరత్నం, డా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,రెస్కో చైర్మన్ వీ.జీ ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, నియోజక వర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, ఎంఆర్ సురేష్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కొత్తపేట ఇంచార్జ్ అప్పు (ముభీన్),క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, వేడి, రోహిత్, ప్రశాంత్, ఇర్ఫాన్, సతీష్ కుమార్, నాను మహిళలు కడ అడ్వైజర్ సుగుణమ్మ, రెస్కో డైరెక్టర్ అనసూయమ్మ, తెలుగు దేశం పార్టీ నాయకులు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెనమాకులపల్లి పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు




**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కెనమాకులపల్లి గ్రామపంచాయతీ, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డు కి ఎంపిక కాబడినది అని 6 వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేపడుతుందని, ఎంపీడీవో ఏపీఆర్.కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ శాంతిపురంలోని అన్ని గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా చేయుటకు, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ శాంతిపురం మండలంగా తీర్చిదిద్దుటకు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసినట్లు తెలిపారు. దీనికి గాను 80 లక్షల విలువతో ప్రతి గ్రామపంచాయతీ కి, మూడు లక్షల విలువగల ఎలక్ట్రికల్ ఆటోలు మంజూరు చేశారని తెలియజేశారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ అవసరం మేరకు క్లాప్ మిత్రాలను నియమించుకుని మండలం మొత్తంగా 60 మంది క్లాప్ మిత్రాలను నియమించుకున్నారని వీళ్ళకి ఆర్థిక సంఘం నిధుల ద్వారా ఎటువంటి ఇబ్బంది లేకుండా గౌరవ వేతనం చెల్లించుటకు సుమారు 50 లక్షల రూ. అందుబాటులో ఉంచడం జరిగినది. గ్రామాలలో శిధిలావస్థలో ఉన్నటువంటి తయారీ కేంద్రాలను 10 లక్షల జడ్పీ, గ్రామపంచాయతీ నిధులతో మరమ్మతులు చేసి, వినియోగంలోకి తేవడం అయినది. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ చిత్తూరు ప్రాజెక్టు డైరెక్టర్ కడ కుప్పం వారి పర్యవేక్షణలో జరుగుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట

- తిరుపతి పార్లమెంటు టీడీపీ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య
- ఓజిలిలో ఆటోవాలాలా సంబరాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేశారని ఓజిలి టీడీపీ సీనియర్ నేత, తిరుపతి పార్లమెంటు టీడీపీ బీసీ కార్యవర్గ సభ్యులు పాడి. సుబ్బయ్య అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన ఓజిలి బస్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్లతో కలిసి సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయనతో కలిసి ఆటో డ్రైవర్లు సంబరాలు చేసుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఇచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన డ్రైవర్లందరికీ ఏడాదికి 15వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. గత వైసీపీ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇస్తే, కూటమి ప్రభుత్వం 50 శాతం పెంచి రూ.15 వేలు అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ముమ్మడి సుధాకర్, రఫీ, ఎన్ .శ్రీనివాస రావు, ఆటో యూనియన్ నాయకులు మాభాషా, యుగంధర్, నజీర్, షాహుల్, ఇస్మాయిల్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ దహనంపై భూమన ఆధ్వర్యంలో వైసిపి నిరసన

- ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతిరెవెన్యూ, వెదురుకుప్పం మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహ దహన ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ దహనం వంటి దారుణ సంఘటనను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుంటూ పచ్చ పత్రికల మద్దతుతో తెలుగుదేశం పార్టీ నాయకులు దళిత సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేయడం దళితుల ఆత్మగౌరవంపై దాడి అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. దళితుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ ఘటనపై ఎంపీ మద్దిల గురుమూర్తి జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేయగా, కమిషన్ వేగంగా స్పందించి చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు జారీ చేసి విచారణ నివేదిక సమర్పించాలని ఆదేశించింది. దళితుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి ఘటన లను సహించబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, గంగాధర నెల్లూరు సమన్వ యకర్త కృపాలక్ష్మి, చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప, చిత్తూరు నియోజక వర్గ సమన్వయకర్త విజయానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా వితరణ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో చిత్తపార ఎంపీపీ ఉన్నత పాఠశాలకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సహకారంతో బీరువా వితరణ చేశారు. పాఠశాల విద్యాసామాగ్రి భద్రపరచుకోవ డానికి ఒక బీరువా కావాలని, టీడీపీ కార్యకర్త రాజేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రాజేష్ వెంటనే ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దృష్టికి తీసుకువెళ్లారు..ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ వెంటనే స్పందించి పాఠశాలకు బీరువా అందించాలని సూచించారు. గుడిపాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు రాజేష్ మరియు శరత్ వెంటనే పాఠశాలకు బీరువా వితరణ చేయడం జరిగింది. పాఠశాల చదువుతున్న విద్యార్థులకు చాక్లెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాజేష్,శరత్, గోవింద్, లెజెండ్ గ్రూప్ సభ్యులు గుడిపాల. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి జరిమానా

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ**



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందిపై చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ సాయినాథ్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ నిర్వహించిన తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 13 మంది పట్టుబడ్డారు. వీరిని అక్టోబర్ 4న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి కుమారి ఉమా దేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.1,30,000 జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై ఇకపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది డ్రైవర్ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకూ ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం మొదటిసారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష, రెండోసారి అయితే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష విధించబడవచ్చని వివరించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ముత్యాలపాడు దళితవాడలో బగ్గుమన్న పాత కక్షలు పరస్పర దాడిలో ఇద్దరికి గాయాలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముత్యాలపాడు దళితవాడలో అర్ధ రాత్రి పాత కక్షలు భగ్గుమన్నాయి. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో రెండు వర్గాల వారు మద్యం మత్తులో కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. గత కొంత కాలంగా ఇరు వర్గాల మధ్య వివాదాలు నడుస్తున్నాయి. ఈ పాత కక్షలు ఎంతవరకు దారి తీస్తాయో అనే అనుమానాలతో దళితవాడ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహం దహనం చేసిన నిందితులను శిక్షించాలి

**- ఐడిజెఎన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్**



**తడ, మేజర్ న్యూస్ :** వెదురుకుప్పం మండలం దేవళంపేటలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్టు నెట్వర్క్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు విలేకరుల సమావేశంలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్, జిల్లా ఎస్పీ స్పందించి విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఐ డి జే ఎన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కలిసిన రామ్‌శెట్టి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ సుబ్రమణ్య స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బిజెపి నాయకులు రామ్ శెట్టి రాజశేఖర్, గుంటూరు జిల్లా సత్తనపల్లి ఎమ్మెల్యే శ్రీ కన్నా లక్ష్మీనారాయణని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## కలిగిరి కొండపై కిటకిటలాడిన భక్తజనం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కలిగిరి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులతో కిట కిటలా డారు. మూడవ శనివారం కావడంతో స్వామి వారి దర్శనార్థం కోసం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ నుండి ఆలయ మూలవిరాట్ అయిన కలిగిరి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. కలిగిరి కొండపై స్వామివారి పాద ముద్రం వద్ద మహిళా భక్తులు కర్పూర హారతులతో ప్రత్యేక పూజలను చేపట్టారు. అనంతరం పూతలపట్టు మండలం కొత్తూరు గ్రామస్తులు స్వామివారికి ప్రత్యేక అర్చన అభిషేకాలను నిర్వహించారు. మూడో శనివారం కావడంతో స్వామివారి దర్శనం కోసం కోలగిరి కొండపై వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో కలిగిరి కొండ వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో దిలీప్ స్వామి వారి దర్శనార్థం కోసం భక్తులకు బార్కెట్లను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండలంలోని పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.





## ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవడమే ప్రధాన ఉద్దేశం

**- డ్రైవర్లను సత్కరించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్ల ఆర్థిక కష్టాలు తీర్చే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" సంక్షేమ పథకంపై హర్షం వ్యక్తం చేస్తూ నగరంలోని ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్‌లో సంబరాలు చేశారు. తమ సంక్షేమం కోసం ఆలోచించి మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ఆటో డ్రైవర్లకు మిఠాయిలు తినిపించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు మోహన్ రాజ్, వెంకటేష్ యాదవ్, శరత్, పచ్చయప్ప, ఉదయ్ కుమార్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**-ఎమ్మెల్యే చేతుల మీదగా భీమవరం గ్రామంలో తారు రోడ్డు ప్రారంభోత్సవం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు నుంచి భీమవరం గ్రామం వరకు నూతనంగా ఏర్పాటు తారు రోడ్డును సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లతో కలసి ప్రారంభించారు. ముందుగా మేనకూరు గాంధీ సెంటర్లో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేనకూరు నుంచి భీమవరం వరకు 88 లక్షల నాబార్డ్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన తార్ రోడ్డును ఎమ్మెల్యే విజయశ్రీ ప్రారంభించారు. రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ శ్రీ కి గ్రామస్తులు పూలబాట వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తట్ట మట్టి పోసిన దాఖలాలులేవన్నారు. కూటమి ప్రభుత్వం రా గానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ము ఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. అందులోభాగంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, తారు రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆమె పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ బి రమణయ్య, ఏ ఈ శ్రీనివాస రావ్, తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ సురేష్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, నాయకులు నెలవల రాజేష్, పార్థసారథి, పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**- మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్ల కష్టాన్ని సీఎం చంద్రబాబు దగ్గరగా చూశారని ఓజిలి టిడిపి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు. వారి కష్టాలను తీర్చేందుకే ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల నష్టపోతున్నామంటూ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో వారికి అండగా నిలిచేందుకు ఏడాదికి 15000 ఇచ్చేందుకు చంద్రబాబు ముందుకు వచ్చారని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వంపై రూ.466 కోట్ల భారం పడనుందని వివరించారు. స్త్రీ శక్తి పథకం వల్ల జీవనోపాధి ఇబ్బంది ఎదురైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం చేసి సీఎం చంద్రబాబు గొప్ప మనసు చాటుకున్నారని. మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న చంద్రబాబు నాయుడు... ఆటో డ్రైవర్ల కోసం కూడా నూతన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే ఆటో యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం చంద్రబాబుని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు కోరారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ : మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తగా ఆటో మిత్ర ద్వారా 6777 మంది లబ్ధిదారులకు బ్యాంకు రూపాయలు 15000 ఖాతాలో జమ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ సహకారాన్నిఅందిపుచ్చుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు స్వయం కృషితో ఉపాధి కోల్పోకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసిందని అనిల్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రూ. 4000 కు పెంచామన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 15000 పెన్షన్ అందిస్తున్నామన్నారు. దీపం -2 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి ఏటా రూ.15000 ఆర్థిక సాయం అందించారు. ఆటోడ్రైవర్లు ఆత్మాభిమానంతో వ్యవహరిస్తూ మహిళలకు గౌరవం అందించాలన్నారు. ఎవరైనా తమ వాహనంలో వస్తువులు లో వస్తువులు పోగొట్టుకుంటే తిరిగి తెచ్చి ఇచ్చే విధానం అభినందనీయమన్నారు. పరిమితికి మించి ఎక్కువ మందిని ఆటోలో ఎక్కించుకొని ప్రమాదకర రీతిలో ప్రయాణం చేయడాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపి క్లినిక్ల తనిఖీ



**పలమనేరు మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి సుధారాణి పలమనేరు అర్బన్ పరిధిలోని ఆర్‌ఎంపి క్లినిక్స్ పై ఆకస్మిక తనిఖీ చేశారు. ఆర్‌ఎంపి వారు ఇష్టం వచ్చినట్లు చికిత్స చేయరాదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, ఇంజక్షన్లు, సెలైన్స్ ఇవ్వడం నేరమని తద్వారా చర్యలు తీసుకొనడం జరుగుతుందని హెచ్చరించారు. టీ.ఎస్ రామచంద్ర ఆర్‌ఎంపీ క్లినిక్ నందు విచ్చలవిడిగా సెలైన్లు, ఇంజక్షన్లు వాడుతూ పట్టుబడ్డారు. ఇతనిపై చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. పబ్లిక్ హెల్త్ ఆక్ట్ ప్రకారం ప్రజల ఆరోగ్యం కాపాడడం అందరివిది అని, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకొనిబడునని ఆమె తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణోత్సవం





**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పరమసముద్రం పక్కన నెలకొన్న బేటరాయస్వామి కొండపై శనివారం శ్రీనివాస కళ్యాణోత్సవంను వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీనివాస కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంవత్సరంలో పోరటాసి నెల మూడవ శనివారం కొండపై వెలసిన బేటరాయ స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణోత్సవంను ఘనంగా నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు ఉదయాన్నే కొండపైకి చేరుకొని స్వామి వారి ప్రతిమలను ఏర్పాటు చేసి కళ్యాణోత్సవంను ప్రారంభించారు. ప్రత్యేక అలంకరణతో ఏర్పాటుచేసిన కల్యాణమండపంలో తిరుమల తిరుపతి దేవస్థాన అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కొనసాగిన ఈ కల్యాణాన్ని చూడటానికి కుప్పం పట్టణ చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. ప్రత్యేకంగా అన్నదానం ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరికి అన్నదానం చేశారు. భక్తులు కూడా గోవిందా.. గోవిందా అంటూ భక్తి పార్వస్యంలో పులకించిపోయారు. శ్రీనివాస కళ్యాణం సందర్భంగా శనివారం స్వామికొండ ఆవరణం భక్తజనంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, కడ పీడి వికాస్ మరమ్మత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఉడ చైర్మన్ డాక్టర్ సురేష్, సిబిఎన్ వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, రెస్కో చైర్మన్ ప్రతాప్, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం.రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షులు రాజగోపాల్, నడుమూరు సర్పంచ్ జేకే.సంతోష్, చెక్కునత్తం మణి, మండల యువత అధ్యక్షుడు సుబ్బు, కొత్తపేట ఇంచార్జ్ అప్పు ముఖేష్,క్లస్టర్ ఇంచార్జ్ వేడి, రోహిత్, ప్రశాంత్, నవీన్, ఈఆర్ బి బాలాజీ, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, బేటరాయస్వామి కొండ భక్తాదులు, బేటరాయస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోయకొండ హుండీ ఆదాయం రూ.62.21లక్షల ఆదాయం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం చౌడేపల్లి మండలం దిగుపల్లి గ్రామంలో ప్రముఖ శక్తిక్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయంలో శనివారం నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా రూ.62,21,142లు ఆదాయంగా సమకూరినట్లు ఈఓఉపకమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయంలో



నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదుతో పాటు 72 గ్రాముల బంగారం 75 గ్రాముల వెండి ఇతర దేశాల కరెన్సీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కువైట్ 1/4 దినార్ 2 ,1 దిన ఒకటి, 5 దినార్ 1, కెనడా 50 డాలర్స్, కొరియా వెయ్యి, నోట్లు అమ్మవారికి భక్తులు కానుకలుగా వేశారన్నారు. అదేవిధంగా కొండకిందగల రణభేరి గంగమ్మ దేవస్థానం హుండీ ద్వారా రూ.46,310లు ఆదాయంగా సమర్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కానీ నిర్వహణ అధికారి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వారు, ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.



# నేను ఆటోవాణ్ణి.. ఆటో వాణ్ణి... బాషా సినిమా పాట పాడిన ఎమ్మెల్యే థామస్

**ఆటో డ్రైవర్ల సేవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు మానవతా దృక్పథంతో ఉచిత సేవలు అందించాలన్న ఎమ్మెల్యే**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నేను ఆటో వాణ్ణి.. ఆటో వాణ్ణి అన్నగారి మాట వాడ్ని, న్యాయమైన రేటు వాడ్ని, ఎదురులేని ఆటగాడిని, అందమైన పాట గాడిని, మంచోళ్ళకు మంచి వాణ్ణి, తప్పుడు వాళ్లకు వేటగాడిని, అచ్చమైన తెలుగు వాడిని, మచ్చలేని మనసువాడినిరా.. అంటూ భాషా సినిమా పాటను గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ పాడి పలువురిని ఆలరింపజేశారు. శనివారం గంగాధర నెల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించి ఆదుకోవడం డ్రైవర్లకు సువర్ణ అవకాశమని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తమ వాహనాలకు



సంబంధిత రికార్డులను,, బీమా, తదితర మోటార్ వాహన చట్టానికి అనుగుణంగా తమ వాహనాలను భద్రత చర్యలతో నడపాలని సూచించారు. ప్రయాణికుల వద్ద న్యాయపరమైన రేట్లు తీసుకుని, అవకాశమున్న చోట గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు ఉచితంగా సేవలు అందించాలని డ్రైవర్లను కోరారు. ఆటో డ్రైవర్లసేవా పథకం ద్వారా నియోజకవర్గంలో 936 మంది ఆటో డ్రైవర్లకు 1.40 కోట్ల రూపాయల చొప్పున వారి అకౌంటులకు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లాగా నమ్మించి మోసం చేయలేదని, అర్హత ఉండి లబ్ధిపొందని వారికి సైతం త్వరలో మంజూరు చేపిస్తానని ఎమ్మెల్యే డ్రైవర్లకు హామీ ఇచ్చారు. నేను అంబేద్కర్ వారసుడనని గొప్పలు చెప్పుకుంటూ కాలయాపన చేసిన నారాయణస్వామిపై ఎమ్మెల్యే థామస్ మండిపడ్డారు. ఎక్కడైతే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగిందో అక్కడే గంటల వ్యవధిలో కాంస్య అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసి నివాళులర్పించామని ఎమ్మెల్యే నారాయణస్వామికి గుర్తు చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డబుల్ ఇంజన్ పాలనలో మరింతగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, మండల స్థాయి అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే

**అంబేద్కర్ విగ్రహ ఘటన నేరస్థులకు తగిన శిక్ష పడుతుంది... ఎంపీ, ఎమ్మెల్యే**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జీడీ నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేట వద్ద నూతనంగా ప్రతిష్టించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావుతో కలిసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దుండగులు నిప్పు పెట్టడంపై విచారణ వ్యక్తం చేసి ఖండించారు. వారు మాట్లాడుతూ జరిగిన సంఘటనపై పోలీసులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్లు వివరించారు. హత్య రాజకీయాలు, దొంగ చాటు రాజకీయాలు వైసీపీకి అలవాటైందని.. ఈ విషయంలో తెదేపా కార్యకర్తలు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. వైసీపీ చేస్తున్న ధర్నాలు చూస్తే.. దొంగేలే.. దొంగా దొంగా అన్నట్లుగా ఉందన్నారు. జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారని నేరస్తులు ఎవరో తేలుస్తారని.. శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. కూటమి ప్రభుత్వాన్ని చెడు చేయాలని, ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదన్నారు. జరిగిన సంఘటనపై సకాలంలో స్పందించి.. రాత్రికి రాత్రే నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్‌ని, స్థానిక కూటమి నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, స్థానిక తెదేపా, కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

**సూళ్లూరుపేట నియోజకవర్గం :**
1.నాయుడుపేట

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్: 9346318232 | ఫోన్ నెంబర్: 6301107116 |

## అంబేద్కర్ విగ్రహం దహనంపై పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి- ఆవల దాస్



**తడ, మేజర్ న్యూస్:** భారతదేశ సమైక్యత కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి రాజ్యాంగాన్ని రచించిన మన భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వెదురు కుప్పం మండలం బొమ్మేపల్లి పంచాయితీ దేవళంపేట గ్రామంలో నిప్పు పెట్టిన నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్య తీసుకోవాలని శనివారం మాలమహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవల దాస్ డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిందితులను గుర్తించి పారదర్శకంగా విచారణ జరిపించాలని, అసలు నిందితులని గుర్తించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా పరిధిలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని ,ఈ విషయాన్ని రాజకీయం ఆరోపణలు ప్రత్యారోపణలు మంచిది కాదని, పోలీస్ శాఖ వారు నిష్పక్షపాతంగా వ్యవహరించి అసలు నిందితులను పట్టుకొనవలసిందిగా కోరారు . మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాలమహానాడు నుండి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## అందరికీ "ఆటో డ్రైవర్ల సేవ" పథకాన్ని వర్తింపచేయాలి




**గూడూరు, మేజర్‌న్యూస్ :** లైసెన్సులు కలిగి ఉన్న నిరుపేద ఆటో డ్రైవర్ అన్న లందరికీ "ఆటో డ్రైవర్ల సేవ" లో పథకాన్ని అందజేయాలని సి.ఐ.టి.యు ఆటో కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బివి రయణయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆటో డ్రైవర్లు ఇతర రవాణా రంగ కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అధిక పెనాల్టీలను విధించేందుకు తీసుకువచ్చిన జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. నిబంధనలు వెంటనే కూటమి ప్రభుత్వం సరిచేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర సంక్షేమ పథకాలలో సైతం అనేక షరతులు విధించడం వల్ల లబ్ధిదారుల సంఖ్యను ఉద్దేశపూర్వకంగా తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తూ ఉందన్నారు. "ఆటో డ్రైవర్ల సేవ" లో పథకాన్ని పొందేందుకు విధించిన షరతులను ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీరాముల్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏటవాకిలి పంచాయతీ ఏటవాకిలి గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి శనివారం శివైక్యం చెందారని తెలిసి మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి గ్రామానికి వెళ్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సెక్రటరీ చైతన్య రాయల్, ఏపీ వై ఎస్ ఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కో క్లస్టర్ ఇంచార్జి హరి, మహేంద్ర రాయల్, బాబు రెడ్డి, సదా రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, అమర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో సామి అమ్మ వాళ్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద పుత్తూరు చెందిన మురళీధర్ రెడ్డి మరియు ఎక్సైజ్ సీఐ శిరీషా దేవి వారి కుటుంబ సభ్యులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ఆలయానికి తిరుపతికి చెందిన గురప్ప నాయుడు ఆలయానికి వెండి సహస్రధార తట్టను ఆలయానికి అందజేసినట్లు ఆయన తెలిపారు.





## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**నగరి మేజర్‌న్యూస్ :** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం దేవలం పేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలిలి.. ప్రజా యువజన మరియు కార్మిక, అంబేద్కర్ సంఘాల నాయకులు డిమాండ్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక్క దళితులకే నాయకుడు కాదని భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరులకి భారత రాజ్యాంగాన్ని అందించారు ప్రపంచ దేశాల్లో అంబేద్కర్ని దేవుడుగా కొలుస్తున్నారని ఆయన ప్రపంచ మేధావి అని అలాంటి మహనీయుడు పైన విగ్రహాన్ని నిప్పు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నగరి అఖిల భారత యువజన సమైక్య (ఏ ఐ వై ఎఫ్) ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ముత్తు సురేష్ నేతాజీ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేయడం జరిగింది ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు ప్రజాస్వామ్య ప్రభుత్వంలో తప్పు ఎవరు చేసినా ఎంతటి వారైనా తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు వేలన్ అంబేద్కర్ సంఘం నాయకులు న్యాయవాదులు సుశీల్, బాబు, నాగరాజు, అంబేద్కర్ విగ్రహం నికి నిప్పు పెట్టిన దుండగులను




చట్టం ముందు దోషిగా నిలబెట్టి కఠినంగా శిక్షించేందుకు పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన ఘటన సామాన్య ప్రజలకు సైతం రక్షణ లేకుండా భయభ్రాంతులను గురి చేస్తుంది. నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతాం అని ఈ ఉద్యమంలో (ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు)పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమం లో యువజన సంఘం నాయకులు జేమ్స్ సురేష్ రాజ్కోటి నేతాజీ నరేష్ మారన్ ప్రతాప్ ప్రజా సంఘాల నాయకులు కోదండయ్య వేలన్ రవి సుశీల్ బాబు నాగరాజు అహ్మద్, రవి భాషా శ్రీనివాసన్ శిరవుద్దీన్ కుప్పన్ యువకులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువుల "గురుదక్షిణ"

**- ఆరు లక్షల విరాళాలతో నిర్మించిన కళావేదిక డైట్‌కు అంకితం**

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం (అక్టోబర్ ఐదు) సందర్భంగా 1985 86 విద్యా సంవత్సరంలో స్థానిక డైట్ కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణ పొంది నేడు ఉపాధ్యాయులుగా, వివిధ హోదాల్లో పనిచేస్తున్న నాటి విద్యార్థులు నేడు గురుదక్షిణ గా




సుమారు 6లక్షల అంచనా వ్యయంతో విరాళాలుగా సేకరించి కళావేదిక ను నిర్మించి తాము చదువుకున్న డైట్ విద్యాసంస్థకు రేపు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అంకితం చేయనున్నారు. 1985 86 సంవత్సరంలో శిక్షణ పొందుతున్న సమయంలో ప్రార్థనా సమావేశాన్ని మామిడి చెట్ల మధ్య అప్పటికే నిర్మించిన ఒక గట్టుపై నిర్వహించుకునేవారు. అప్పటినుండి ప్రార్థనాసమావేశ ప్రాంగణం ఎటువంటి అభివృద్ధి లేకుండా మరింత శిథిలమై నిరుపయోగంగా మారింది. ఈ పరిస్థితిని పరిశీలించిన మాజీ విద్యార్థులు దీనిని అభివృద్ధి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలని సంకల్పించారు. అప్పటి ప్రార్థనా సమావేశ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడానికి విరాళాలు సేకరించి "కళావేదిక"గా అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు. ఆమే రకు ఈ ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి నిత్య ప్రార్థన సమావేశంతో పాటు,ఇతర విద్యాసంబంధ సమావేశాలకు కళా,సాహిత్య కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కళావేదిక పేరుతో నిర్మించి తాము చదువుకున్న విద్యాసంస్థకు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నాటి శిష్యులే నేటి గురువులుగా గురుదక్షిణగా భావించి ప్రిన్సిపల్ వరలక్ష్మితో ప్రారంభోత్సవం చేయించి నేడు అంకితం చేయనున్నారు.

## మొదటిసారి ఐ ట్రిబుల్ ఈలు ఒకే వేదిక పైకి రావడం సంతోషకరం

**చంద్రగిరి మేజర్ న్యూస్ :** మొట్టమొదటిసారిగా ఐ ట్రిబుల్ ఈలు ఒకే వేదిక పైకి రావడంతో విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కలుగుతాయని ఐ ట్రిబుల్ ఈ, పిఇఎస్, పి ఎల్ ఈ ఎస్, ఐఏఎస్ జాయింట్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ వి ఎస్ కే మూర్తి తెలిపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఆరేపల్లి రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో శనివారం ఐ ట్రిబుల్ ఈ, పిఇఎస్, పి ఎల్ ఈ ఎస్, ఐఏఎస్ జాయింట్ చాప్టర్ – హైదరాబాద్ సెక్షన్ ఆధ్వర్యంలో స్టూడెంట్ కాంగ్రెస్ 2025 ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డా. వి.ఎస్.కె. మూర్తి బలిజేపల్లి మాట్లాడుతూ, "మొదటిసారి మూడు ఇఈఈఈఈ సొసైటీలు ఒకే వేదికపై విద్యార్థులకు కొత్త అవకాశాలు అందిస్తున్నాయి. భవిష్యత్తులో సుస్థిర శక్తి రంగంలో ఎఐ, డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యం కీలకం" అని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. నాగరాజ్ రామారావు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు.ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొ. కల్యాణ్ కుమార్ సేన్ (అమెరికా) మాట్లాడుతూ, బలమైన ఇంజనీరింగ్ పునాదులపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీసీఎస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్



బాలా పెద్ది, ఏ డబ్ల్యు ఎస్ నుండి సైనాథ్ బంధకవి పరిశ్రమా దృక్పథాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. రామకృష్ణ కప్పగంటు, పి. బాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. గ్లోబల్ లీడర్ల ఉపన్యాసాలు, నైపుణ్యాభివృద్ధి సెషన్లు, కెరీర్ మెంటరింగ్, నెట్వర్కింగ్ అవకాశాలు విద్యార్థులకు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా మోహన్ బాబు విశ్వవిద్యాలయం పరిశ్రమతో అనుసంధానమైన ఇన్నోవేషన్ కేంద్రంగా మరింత ప్రతిష్ఠను సంపాదించింది. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు విశ్వవిద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు కార్వేటినగరం చెందిన ఉమాపతి రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో పెరటాసి నెల మూడవ శనివారం కావడంతో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కిషోర్ డిఎం పురం స్కూల్లో పిడి, ఎన్.కిరణ్ పుత్తూరులో ఉపాధి హామీ ఏఐ. రేషిత రెడ్డి, దీపిక రెడ్డి, టెండుల్కర్, వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ పాల్గొనడం జరిగినది.



## అంబేద్కర్ విగ్రహాన్నీ దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేయడం అత్యంత సిగ్గుచేటు అమానవీయ చర్యగా సిపిఐ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య ఒక ప్రకటనలో ఖండించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం అణిచివేతకు గురైన వర్గాలు నాయకుడు మాత్రమే కాదు భారతరాజ్యాంగ నిర్మాత అని గుర్తు చేశారు. ఆయన విగ్రహాన్ని అపవిత్రం చేయడం అంటే భారత గణతంత్ర ఆత్మపై దాడి చేయడమేనన్నారు ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## అంధకారంలో అక్కుర్తి, పట్టించుకోని విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో అంధకారం నెలకొంది. శనివారం వేకువజాము నుంచి వర్షం కురవడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అయితే రాత్రి వరకు పునరుద్ధరించకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాగునీటి కోసం అవస్థలు పడ్డారు. విద్యుత్ లేకపోవడంతో దోమలు స్వైర విహారం చేశాయి. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు అల్లాడిపోయారు. అక్కుర్తి వద్ద ఉన్న రైల్వే అండర్‌బ్రిడ్జి కింద వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాగా విద్యుత్ శనివారం అర్ధరాత్రి వరకు కూడా పునర్దుద్ధరణ కాలేదు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్‌ను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పుంగనూరు రాతి మసీదు భూములను రక్షించండి

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** పుంగనూరు రాతి మసీదు భూములను రక్షించాలని ముస్లిం మైనార్టీ సోదరులు పలువురు దళితులు కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. వారు ప్రసంగిస్తూ మండలం లోని కాటిపేరు పంచాయతీ గురుమర్దన పల్లిలో పుంగనూరు రాతి మసీదుకు సంబంధించిన భూములు 496 ఎకరాలు



ఉన్నాయని వాటిలో కొందరు రైతులు శతాబ్దాల తరబడి కౌలుకు సాగు చేసుకుంటున్నారని వారు అన్నారు. ప్రతి సంవత్సరం రాత్రి మసీదు కోసం రైతులు ధాన్యం ధనం ఇచ్చేవారన్నారు. అయితే కొందరు స్వార్ధపరులు రాత్రి మసీదు భూములను కాజేయాలని కలుస్తున్నారని స్థానికంగా ఉన్న దళారీలతో చేతులు కలిపి కొన్ని తప్పుడు విక్రయ పత్రాలను సృష్టించి ఆ భూముల నందు బాగా వేయాలని చూస్తున్నారని అన్నారు. పుంగనూరు జమీందారు నుంచి రాతి మసీదు భూములపై సర్వహక్కులు ఉన్నట్లుగా తమ వద్ద రికార్డులు ఉన్నాయని అయితే కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను స్వాహా చేయాలని చూస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు రాతి మసీదు ముస్లిం మైనార్టీ సోదరులు గురువర్ధనపల్లి కౌలు రైతులు పాల్గొన్నారు.

## భూములు రీసర్వే సద్వినియోగం చేసుకోండి

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వివిధ గ్రామాలు ప్రజలు భూములు రీసర్వే సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి తహసీల్దారు జనార్ధన్‌రాజు కోరారు. శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి, ఉడమల పాడు గ్రామాల్లో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సర్వేలు తప్పుల తడకగా సాగిందని ప్రజలు ఫిర్యాదుల చేయడంతో ప్రభుత్వం స్పందించి రీసర్వే చేస్తోందన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రంమలో డీటీ జగన్‌మోహన్, సర్పంచ్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని మండలంలోని పునబాక గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా ఎస్.సి.సెల్ ఉపాధ్యక్షులు యాగని బెన్నీ డిమాండ్ వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం బొమ్మయ్యపల్లి పంచాయతీ దేవళంపేటలో జరిగిన ఘటన బాధాకరం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను పార్టీలకు అతీతంగా అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేవళంపేట గ్రామంలో గురువారం రాత్రి సమయంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలను అవమానపరిచే చర్య అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన దుండగులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, అంబేద్కర్ విగ్రహాలపై దాడులు సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలుగా పరిగణించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



## 7 నుండి 9 వరకు తిరుపతిలో జాతీయ సహకార సమావేశం

**వర్క్‌షాప్‌కు సంబంధించిన ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేపట్టాలి**

**లైజన్ అధికారులు వారికి కేటాయించబడిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి... కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ నెల 7 నుండి 9 వరకు తిరుపతిలోని తాజ్ హెూటల్ వేదికగా జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వర్క్ షాప్ నిర్వహణ జరగనున్నదని, ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం మద్యాహ్నం స్థానిక కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి నందు జరగనున్న జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వారు నిర్వహిస్తున్న వర్క్ షాప్ పై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారిణి లక్ష్మిలతో కలసి విధులు కేటాయించబడిన కమిటీలు, లైజన్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న వివిధ కార్యక్రమాల అమలుపై సమీక్షించడానికి త్రైమాసిక సమావేశం జరగనుందని, ఈ సమీక్ష సమావేశానికి జాతీయ సహకార మంత్రిత్వశాఖ సెక్రటరీ ఆశిష్ కుమార్ భుటాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్, ఆంధ్ర రాష్ట్రాలు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ కోఆపరేషన్ మార్కెటింగ్ బి.రాజశేఖర్, సహకార కమిషనర్ ఏ.బాబు, సహకారశాఖ కార్యదర్శులు సహకార సంఘాల రిజిస్ట్రార్‌లతో సహా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి సహకార శాఖ సీనియర్ అధికారులు, కీలకమైన జాతీయ స్థాయి సహకార సంస్థల ప్రతినిధులు సహకార శాఖ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) అధికారులు హాజరవుతారన్నారు. కావున తాజ్ హెూటల్ హాల్ నందు జరుగు ఈ కార్యక్రమానికి అవసరమైన సీటింగ్, స్టేజ్, ఏర్పాట్లు క్రమ పద్దతిగా ఉండాలని, లైజన్ అధికారులు ఎయిర్పోర్ట్ నుండి అతిథులను స్వాగతించి వారు బస చేయు ప్రదేశాలకు జాగ్రత్తగా చేరుకునేలా చూడాలన్నారు. పోలీసుశాఖ వారు తాజ్ హెూటల్ వద్ద బందోబస్త్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. అతిథులకు తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనాలకు ఏర్పాట్లను సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. అలాగే బస చేయు హెూటళ్ల వద్ద మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి, అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. విధులు కేటాయించిన లైజన్ అధికారులు వారి విధులను ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వర్క్ షాప్‌పై తిరుపతి జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్నారు. ఈ జూమ్ కాన్ఫెరెన్స్ లో ఆంధ్ర ప్రదేశ్ కో- ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఎం.డి శ్రీనాథ్ రెడ్డి, అడిషనల్ ఎస్.పి రవి మనోహరాచారి, ఆర్.డి.ఓలు తిరుపతి, కాళహస్తి రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, డి.డి సోషల్ వెల్ఫేర్ విక్రమ్ కుమార్ రెడ్డి, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ అధికారులు, డి.పి.ఓ, డి.ఎస్.ఓ, టూరిజం ఆర్‌డి, తహసీల్దార్‌లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట పురపాలక సంఘంలో జిఎస్టీ సంస్కరణలపై అవగాహన

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘంలో కమీషనర్ చిన్నయ్య, ఆదేశాల మేరకు శనివారం పురపాలక సంఘం సిబ్బంది సూపర్ జీఎస్టీ 2.0 కరపత్రాలను, బ్రోచర్లును పట్టణ ప్రజలకు అందజేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా పేద, మధ్యతరగతి ప్రజలకు కోసం అమలు చేస్తున్న జిఎస్టిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టణ ప్రాంతంలో ఉన్న సూపర్ మార్కెట్, ఫ్యాన్సీ స్టోర్స్, చిల్లర దుకాణాల వెల్లి కొత్తగా అమలు చేసిన జిఎస్టీ కి వస్తువులను వినియోగ దారులకు అందించాలని, అదేవిధంగా వ్యాపారస్తులు కూడవినియోగదారులకు తగ్గించిన జిఎస్టిని గూర్చి తెలియ పరచాలన్నారు. మున్సిపల్ సిబ్బంది ద్వార ఇంటి ఇంటికి జిఎస్టిని గూర్చి తెలియ పరస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి ఆఫీసర్ భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, మెప్మ సిబ్బంది పాల్గొన్నారు.



## జంతు పరిరక్షకులే.. జంతు ఉద్యానవనానికి వెన్నెముక

**ఎస్వీ జూ పార్క్ క్యూరేటర్ సెల్వం ప్రశంస**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** జంతు పరిరక్షకులే జంతు ఉద్యానవనాలకు నిజమైన వెన్నుముక లాంటి వారని శ్రీ వెంకటేశ్వర



జూపార్క్ క్యూరేటర్ సి.సెల్వం(చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) ప్రశంసించారు. శనివారం "అంతర్జాతీయ జూ కీపర్స్ డే"సందర్భంగా స్థానిక శ్రీవెంకటేశ్వర జూపార్క్‌లో కీపర్స్‌డేని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యూరేటర్ సెల్వం విచ్చేశారు. ఆయన చేతులు మీదుగా జూపార్క్‌లో విధులు నిర్వహిస్తున్న అత్యంత విశిష్ట జంతు పరిరక్షకులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ జూపార్క్‌లోని జంతువులను నిత్యం పర్యవేక్షిస్తూ వాటి బాగోగులు చూస్తున్న కీపర్స్ కృషి అభినంద నీయమన్నారు. జూ"లా" అంటే.. కేవలం జంతువులు గురించి మాత్రమే కాదు దానికి దయ, నైపుణ్యంతో సంరక్షణ అందించే వ్యక్తుల గురించి



కూడా అని అన్నారు. జూలో పని చేస్తున్న కీపర్లు అవ్యక్త హీరోలని వారు తమ రక్షణలో ఉన్న జంతువులు ఆరోగ్యం శ్రేయస్సు అలాగే సంతృప్తికరమైన జీవితాన్ని నిర్ధారించడానికి అదృశ్యంగా, అనిర్వచయనీయంగా పనిచేస్తారని కొనియాడారు. జంతువుల ప్రవర్తన పై వారి లోతైన అవగాహన విజయవంతమైన ప్రజా జన కార్యక్రమాలు అలాగే ప్రభావితవంతమైన సంరక్షణ ప్రయత్నాలకు అత్యవసరమైనదన్నారు. అనంతరం అసిస్టెంట్ క్యూరేటర్ జగదీష్ చంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ కీపర్ ఉద్యోగానికి అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలు అలాగే నిబద్ధతను వివరించారు. జాతి నిర్దిష్ట ఆహారాన్ని తయారు చేయడం, స్వచ్ఛమైన క్లోజర్లు నిర్వహించడం నుండి, పర్యావరణ సంతృప్తి అందించడం వరకు కీపర్లు అసాధారణ నిబద్ధతతో నిర్వహిస్తారన్నారు. వారి పనితీరు, నిబద్ధత, సేవాగుణం అలాగే నిర్దిష్ట జంతు సంరక్షణ, ప్రజనన విజయాలతో వారి కృషి ఆధారంగా మొత్తం 12 మంది జంతు పరిరక్షకులకు ప్రశంసనీయ సేవా పత్రాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. జూ కీపర్ల యొక్క కృష్ణమైన పనిని గుర్తించడానికి, వారి వృత్తి గురించి అవగాహనను పెంచడానికి అంతర్జాతీయ జూకీపర్స్ దేను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన వివరించారు.



# పలమనేరులో దిగ్విజయంగా ఆటో డ్రైవర్ల సేవ

**మార్కెట్ యార్డ్ నుంచి మదర్ థెరిసా కళాశాల వరకు భారీగా జరిగిన ఆటో ర్యాలీ**

**ఆటో డ్రైవర్ల ఆనందం...కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు**



**పలమనేరు మేజర్ న్యూస్** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఆటో డ్రైవర్ల కు ఆర్థిక చేయుతను అందించేందుకు ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్ర మం పలమనేరులో దిగ్విజయంగా సాగింది. ఆ మేరకు కూటమి నాయకులతో పాటు అధికార యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం చిత్తూరు డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించా రు. మార్కెట్ యార్డ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ కు చేరుకుని అంబేద్కర్ కు నివాళులర్పించిన అనంతరం గంగవరం మండలంలోని మదర్ తెరిసా కళాశాల వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రైవర్ల కష్టాలు తెలిసిన సీఎం చంద్రబాబు గారు గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా ప్రతి ఆటో కార్మికుడికి ఏడాదికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిన్నరలోనే అన్ని కార్యక్రమాలు అమలు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. చెప్పినవి... చెప్పనవి... చేసి చూపే ఏకైక నాయకుడు చంద్రబాబని.. ఆయనకున్న దూర దృష్టి కారణంగా నేడు రాష్ట్రం అన్ని రంగాలలో పరుగులు పెడుతోందని కొనియాడారు. మనందరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే మునుముందు కూటమి ప్రభుత్వానికి అందరి మద్దతు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, ఎం వి ఐ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి, ఏఎంసి చైర్మన్ రాజన్న, నాయకులు ఆర్. వి. బాలాజీ, రంగనాథ్, కిషోర్ గౌడ్,సోమశేఖర్ గౌడ్,ఆనంద, నాగరాజు రెడ్డి,ఆర్. బి.సి కుట్టి,సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా, నాగరాజు, రాంబాబు,, మదన్, శ్రీధర్, బిఆర్సీ కుమార్, జనసేన నాయకులు దిలీప్ కుమార్,దిలీప్ కుమార్, నాగరాజు సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లులతో పాటు ఆటో యూనియన్ లీడర్లు మురుగ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లనీళ్లపల్లిని సందర్శించిన శాప్ చైర్మన్ రవి నాయుడు



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ తెల్ల నీళ్లపల్లిని శాప్ చైర్మన్ రవి నాయుడు సందర్శించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఇంటికి ఆయన వచ్చారు. ఆయనను గువ్వల రమేష్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. పుష్ప గుచ్ఛమిచ్చి దుశాలవాలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న ప్రజా రంజక పథకాలపై సమీక్షించారు. ముఖ్యంగా క్రీడల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇరువురు చర్చించు కున్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి నాయకులు బోయకొండ సుబ్బు ,ఎనమసానిపల్లి నాగరాజు రెడ్డి, సుదర్శన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ వెంకటరమణ ,సోషల్ మీడియా ప్రతినిధి కళ్యాణ్ ,పవన్ ,అర్జున్ రాయల్, పాలెం రెడ్డి ,సోము, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ



**పలమనేరు మేజర్న్యూస్** రూరల్ మండలంలోని కొలమాసనపల్లి పంచా యతీలోని గొల్లపల్లి గ్రామంలో భాను గారి నూతన గృహాప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని మొరం గ్రామంలో భువనేశ్వరి రేపటి జరుగు వివాహ శుభకార్యక్రమం సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లి అక్షింతలతో ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, తో పాటు రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## పేర్నాడు లో పోషణ మాస వారోత్సవాలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్న్యూస్..** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధి లోని తీర ప్రాంతాలైన పేర్నాడు. పంచాయితీలో ఉన్న అంగన్ వాడి కేంద్రంలో శనివా రం పోషణ మాస వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి వర్కర్ శిరీష మాట్లాడుతూ ప్రజలు రోజు వారి తనే ఆహారంలో చక్కెర, ఉప్పు, తినే అన్నం తగ్గించుకుని ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం తీసుకొ వాలని అన్నారు . ఈ కార్యక్రమంలో భవాని, సుభాషిణి, నిర్మల, ఆశావర్కర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.





## పగలే వెన్నెలను తలపిస్తున్న వీధిలైట్లు

**రొంపిచెర్ల, మేజర్న్యూస్:** రొంపిచెర్ల పంచాయతీ పరిధిలో ఉన్న పాలెం వీధిలో విద్యుత్ దీపాలు పగలే వెన్నెలను తలపిస్తున్నాయి. ప్రభుత్వం వారు విద్యుత్ ఆదా చేయాలని ప్రయత్నిస్తున్న గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వపోతున్నారు ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి రాత్రిపూట మాత్రమే వీధిలైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు

**బడిఈడు పిల్లలందరూ నమోదు కావాలి**

**కుప్పం, మేజర్న్యూస్:** కుప్పం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యానాదిపురం పరిధిలోని ఆవాస ప్రాంతమైన యానాది కాలనీ యందు అడవిబూదుగూరు సిఆర్సి ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి ఇంటింటి సర్వే నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడినారు. బడిలో బడి ఈడు పిల్లలందరూ నమోదు కావాలని నమోదు కాబడిన పిల్లలందరూ బడిలోనే ఉండాలని మధ్యలో బడి మానివేయకూడదని పాఠశాలకు తరచూ గైర్హాసరు కాకూడదని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. వలస కారణంగా నమోదు కాని ఇద్దరు బాలికలను శనివారం పాఠశాలలో నమోదు చేయించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉందని విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తూ ఉందని వాటిని వినియోగించుకుని అక్షయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిఆర్సి జాయింట్ సెక్రెటరీ చిట్టిబాబు , సిఆర్ ఎంటి వెంకట్రాయ శెట్టి , ఉపాధ్యాయులు లోకనాథం , అంగనవాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ల ఆర్థిక భవిష్యత్తు బాగుండాలనే సాయం అందజేత



**పలమనేరు మేజర్న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఆటో రిక్షా మ్యాక్సీ క్యాబ్ మోటర్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ. 15,000 ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం పలమనేరు మదర్ థెరీసా ఇంజనీరింగ్ కాలేజ్ లో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఆడిటోరియం వద్ద డిసిసి బ్యాంకు చైర్మన్ అమావాస్య రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం డిసిసి బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ... నాకు పదేపదే ఒక విషయం గుర్తొస్తుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే ఒక యజ్ఞం, యుద్ధం లాంటిదని తెలిపారు. మన రాష్ట్రం ఆర్థిక విధానం ఆర్థిక పరిస్థితులు ఆర్థిక ఇబ్బందులు ఎలా ఉన్నాయో మీకు అందరికీ బాగా తెలుసు అన్నారు. మన కూటమి నాయకుడు ఇచ్చిన మాట కచ్చితంగా నిలబెట్టుకునే విధంగా ఈ రోజు పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తూ భారమైన బడుగు బలహీన వర్గాలకు కావలసిన సంక్షేమ కార్యక్రమాలు,అభివృద్ధి కార్యక్రమాలు, ఎంత తాపత్రపడి పని చేస్తున్నారో మీకు అందరికీ బాగా తెలుసు అని తెలిపారు. ఇలాంటి సూపర్ సిక్స్ లు ఇంకా ఎన్నో చేస్తారని మాకు నమ్మకం ఉందని మళ్ళీమళ్లీ చంద్రబాబు వస్తే ఇలాంటివి ఇంకా ఎన్నో వస్తాయని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి పెట్టే ప్రతి పథకాన్ని మీరు చాలా చక్కగా ఉపయోగించుకోవాలని తెలిపారు. తద్వారా మీ భవిష్యత్తు బాగుపడాలని ఆయన ఆశ నెరవేరాలని మన ముఖ్యమంత్రి ఎంతో కష్టపడి ఈ రాష్ట్రాన్ని ఇంకా ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. ఈరోజు జిల్లాలో అన్ని నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో ఈ కార్య క్రమాలు చేపడుతున్నామని వారి వారి బ్యాంక్ ఖాతాలకు నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోమశేఖర్,డిఆర్ డిఎ పిడి శ్రీదేవి,పలమనేరు, వి.కోట, బైరెడ్డి పల్లి,యం పిడిఓలు,ఆటో యూనియన్ల డ్రైవర్లు శ్రీనివా సులు, రహిమాన్ జిలాని, బైరెడ్డిపల్లి దిలీప్,వి కోట రంగనాథ్, టిడిపి కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.